# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వైయస్ జగన్ ప్రజా దర్బార్ జనసంద్రంతో నిండిపోయిన క్యాంపు కార్యాలయం


కడప | సంపుటి:01 | సంచిక:46 | శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa,Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana




## 17 మంది బాలబాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు

2లో

# బలహీనపడిన తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు 1.5 కిలోమీటరు ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఇవి గంటకు 65 కి.మీ వేగంతో ఉంటాయని విశాఖ వాతావరణశాఖ అధికారి సుధావల్లి అన్నారు.రాగల 24 గంటల్లో నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల పాటు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాయలసీమ లోనూ కొన్నిచోట్ల ఇవాళ, రేపు మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో 3వ ప్రమాద హెచ్చరిక జారీ చేయగా మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీచేశారు.రాష్ట్రంలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. శనివారం తర్వాత రాష్ట్రంలో వర్షాలు తగ్గుతాయని వాతావరణ అధికారులు తెలిపారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు, విజయనగరం, కృష్ణా, బాపట్ల, ఏలూరు, తూర్పుగోదావరి, విశాఖపట్నం తదితర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. చలిగాలులు వీచాయి. బుధవారం రోజూ పలు జిల్లాలో అక్కడక్కడ చిరుజల్లులు కురిశాయి. అల్పపీడనం తీరానికి సమీపంలో కేంద్రీకృతమై ఉండడంతో తీరప్రాంత జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. కళింగపట్నం, విశాఖపట్నం, తుని, కాకినాడ, మచిలీపట్నం, నందిగామ, గన్నవరం, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు, తిరుపతి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 3 నుంచి 7 డిగ్రీల మేర తగ్గాయి.రాష్ట్రంలో రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాబోయే నాలుగు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని



వాతావారణ శాఖ పేర్కొంది. దక్షిణ ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరం వద్ద, పశ్చిమ మధ్య అల్పపీడన ప్రభావం కొనసాగుతోందని వివరించింది.

## ఉత్తారంధ్రలో ప్రజలను వణికిస్తున్న చలి వాతావరణం

2లో




## లోక్‌సభ ఎన్నికల డేటాసెట్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం



## పెన్షన్ దారులకు గుడ్ న్యూస్.. ఒక రోజు ముందే పంపిణీ..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికే వెళ్లి పింఛన్ల పంపిణీ చేస్తోన్న విషయం తెలిసిందే. పెన్షన్ల కోసం ఎదురు చూడకుండా కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తుంది. అయితే ఒక్కోసారి ఒకటో తారీఖు ఆదివారం వచ్చినా, సెలవు దినాల్లో వచ్చినా సరే పెన్షన్ తర్వాత ఇవ్వకుండా, ఒకటో తేదీ కంటే ముందే పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం నేపథ్యంలో ఈ నెల 31వ తేదీన పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. గ్రామ, వార్డు సచివాలయ నేతలు చేసిన వినతికి సానుకూలంగా స్పందించినట్లు సమా చారం. ఒకట్రెండు రోజుల్లోనే ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయనుందని వార్తలు వస్తున్నాయి. కాగా ఒకటో తేదీన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అన్నవరంలో సీఎం




చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేస్తారని తెలుస్తోంది.

## డీఎంకేను గద్దె దించే వరకు చెప్పులు వేసుకోను

**-48 రోజుల పాటు ఉపవాస దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించిన అన్నామలై**

**-అన్నా యూనివర్సిటీ కేసులో సున్నితమైన సమాచారాన్ని లీక్ చేశారని ఆగ్రహం**

**-బాధితురాలి పేరు, ఫోన్ నెంబర్‌ను లీక్ చేశారన్న అన్నామలై**

తమిళనాట డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు తాను చెప్పులు ధరించనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ప్రతిజ్ఞ చేశారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఆయన వరుసగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక వేధింపుల అంశంపై రాజకీయ దుమారం రేగింది. ఈ అంశంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు కోయంబత్తూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అన్నా యూనివర్సిటీలో జరిగిన లైంగిక వేధింపుల కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు.ఆయన ఇంకా మాట్లాడుతూ, నిరసనలో భాగంగా శుక్రవారం నాడు తన నివాసం వద్ద ఆరుసార్లు కొరడాతో కొట్టుకుంటానన్నారు. రేపటి నుంచి 48 రోజుల పాటు ఉపవాస దీక్ష చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే పార్టీని గద్దె దించే వరకు తాను చెప్పులు వేసుకోనన్నారు.

మిగతా 2లో

## టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 243 మంది పని చేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి... 26 వేల మంది పని చేసే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవడానికి మాత్రం మనసు రావడం లేదని దుయ్యబట్టారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న జేడీఎస్ రూ. 15 వేల కోట్ల నిధులు రాబట్టిందని... కేంద్రంలోని ఎన్డీయేకు ఊపిరి పోసిన టీడీపీ, జనసేన పార్టీలు మాత్రం కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయని విమర్శించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని కోరుతూ 1,400 రోజులుగా కార్మికులు ఉద్యమాలు చేస్తుంటే సీఎం చంద్రబాబు మాత్రం ప్రధానితో మిట్టల్ స్టీల్ గురించి చర్చిస్తున్నారని షర్మిల విమర్శించారు. మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కు ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలని కోరుతున్నారని... ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కు న్యాయం జరగకపోతే ఎన్డీయే నుంచి టీడీపీ, జనసేన బయటకు రావాలని డిమాండ్ చేశారు.



2లో

## కడప మున్సిపల్ స్టేడియంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండవు:రేవంత్ రెడ్డి

-తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అనుమతి ఇస్తామన్న సీఎం

-బౌన్సర్ల విషయంలో కఠినంగా ఉంటానని హెచ్చరిక

-అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని వ్యాఖ్య

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

టాలీవుడ్ ఇకపై బెనిఫిట్ షోల్ మీద ఆశలు వదులుకోవాల్సిందే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలుగు చిత్రసీమ పెద్దలు ఈ రోజు సమావేశమైన సంగతి తెలిసిందే. ఆ భేటిలో బెనిఫిట్ షోల గురించి చర్చకు రాగా... తన వైఖరిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సూటిగా స్పష్టంగా చెప్పారు.సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి మరణం గురించి తెలంగాణ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. తమ ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడేది లేదని, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. టాలీవుడ్ ఇండస్ట్రీ పెద్దలతో జరిగిన భేటీలోనూ తన వైఖరి గురించి మరొక సారి సుస్పష్టంగా రేవంత్ రెడ్డి చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నట్లు ఆయన వివరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి మరణాన్ని తమ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని, అందువల్లే బెనిఫిట్ షోలకు అనుమతి



ఇవ్వడం లేదని, రేవతి మృతి బాధాకరమని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ... ''ఇండస్ట్రీతోనే మేం ఉన్నామని ప్రభుత్వం తరఫున భరోసా ఇస్తున్నాను. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను సెలబ్రెటీలు ప్రమోట్ చేయడంతో పాటు డ్రగ్ క్యాంపెయిన్, మహిళా భద్రత అంశాల విషయంలో చొరవ చూపించాలి. ఇన్వెస్ట్మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి.

మిగతా 2లో

ప్రజాభూమి

# డీఎంకేను గద్దె దించే వరకు చెప్పులు వేసుకోను

మొదటిపేజీ తరువాయి
అన్నా యూని వర్సిటీ కేసుకు సంబంధించి సున్నితమైన సమాచారాన్ని అధికారులు లీక్ చేశారని ఆరోపించారు. ఈ కేసులో బాధితురాలికి సంబంధించిన సమాచారాన్ని లీక్ చేశారని మండిపడ్డారు.

ఆమె పేరును, ఫోన్ నెంబర్‌ను ఎఫ్ఐఆర్ ద్వారా లీక్ చేశారని మండిపడ్డారు. తద్వారా పోలీసులు ఈ కేసులో సరిగ్గా వ్యవహరించలేకపోయారన్నారు.

# 17 మంది బాలబాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు

న్యూఢిల్లీ : 17 మంది బాలబాలికలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని సాంస్కృతిక కేంద్రంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఆర్ట్, సంస్కృతి, ధైర్యం, ఆవిష్కరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ , సామాజిక సేవ, పర్యావరణం వంటి ఏడు విభాగాల్లో వారు సాధించిన అసాధారణ విజయాలకు ఈ అవార్డు వరించింది.అవార్డు గ్రహీతలందరికి రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి పట్ల యావత్ దేశం, సమాజం గర్విస్తోందని అన్నారు. వారు అసాధారణమైన పనులతో అద్భుతమైన విజయాలు సాధించారని, అపరిమితమైన సామర్థ్యాలను కలిగి ఉన్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా పలువురు చిన్నారులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ప్రతిభావంతులైన చిన్నారులకు అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించడం మన సాంప్రదాయంలో ఒక భాగమని అన్నారు. ఈ సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేయాలని ఉద్ఘాటించారు. 2047లో భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న తరుణంలో ఈ అవార్డు గ్రహీతలు దేశంలో వివేకవంతులైన పౌరులుగా నిలుస్తారని అన్నారు. ఇటువంటి ప్రతిభావంతులైనబాల బాలికలు అభివృద్ధి చెందిన భారత్‌కు నిర్మాతలుగా నిలుస్తారని అన్నారు.

# బెనిఫిట్ షోలు, టికెట్ల రేట్ల పెంపు ఉండవు:రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి
బౌన్సర్స్ విషయంలో మేం ఇకమీదట సీరియస్ గా ఉంటాం. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే" అని చెప్పారు.

**ప్రభుత్వం మీద చిత్రసీమకు నమ్మకం ఉంది - సురేష్ బాబు...**రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం మీద తమకు నమ్మకం ఉందని అగ్ర నిర్మాతలలో ఒకరైన దగ్గుబాటి సురేష్ బాబు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... "హైదరాబాద్ సిటీని ఇంటర్నేషనల్ ఫిలిం డెస్టినేషన్ చేయాలనేవి మా కల. ఆ రోజుల్లో ప్రభుత్వ సాయం తోనే చెన్నై నుంచి హైదరాబాద్ నగరానికి టాలీవుడ్ ఇండస్ట్రీ వచ్చింది. ఇప్పుడు నెట్ ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్ గా ఉండాలని మేం కోరుకుంటున్నాం" అని ఆయన చెప్పారు.

**చిల్డ్రన్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించాలి - రాఘవేంద్రరావు...**

ముఖ్యమంత్రులు అందరూ చిత్రసీమను భాగాన్ని చూసుకున్నారని, ఈ ప్రభుత్వం సైతం మమ్మల్ని బాగా చూసుకుంటుందని దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... "చంద్రబాబు హయాంలో హైదరాబాద్ వేదికగా చిల్డ్రన్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఇప్పుడు కూడా నిర్వహించాలని కోరుతున్నాను" అని అన్నారు.

యూనివర్సల్ లెవెల్‌లో స్టూడియో సెటప్ ఉండాలని నాగార్జున పేర్కొన్నారు. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటివ్‌లు ఇస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలనేది తమ కోరిక అని నాగార్జున అన్నారు. ప్రభుత్వానికి చిన్న చిన్న విషయాలు పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సంధ్య థియేటర్ ఘటన తమను కూడా బాధించిందని మురళీ మోహన్ అన్నారు.

# ప్రారంభమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

బెంగళూరు : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం కర్ణాకలోని బెల్గావిలో ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్లీనరీ ప్రారంభమై 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డి.కె.శివకుమార్‌లు బెల్గావిలోని వీరసౌధ స్మారకం వద్ద మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ అధ్యక్షతన 1924లో కాంగ్రెస్ మొట్టమొదటి సమావేశం 'బెల్గాం సెషన్' ఇక్కడే జరిగింది. గాంధీ ఒకేఒక్కసారి అధ్యక్షత వహించడంతో ఈ సమావేశం చారిత్రక ప్రాధాన్యత పొందింది. నేడు బెల్గావిలో 'నవ సత్యాగ్రహ బైఠక్ ' చేపట్టాలని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. డిసెంబర్ 27 (శుక్రవారం ) జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ చేపట్టనున్నట్లు



ప్రకటించాయి.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీలతో పాటు సిడబ్ల్యుసి సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులు, పార్టీ మాజీ ముఖ్యమంత్రులు దాదాపు 200 మంది నేతలు ఈ చారిత్రక సమావేశానికి హాజరుకానున్నారని ఆ వర్గాలు పేర్కొన్నాయి.






# జిల్లాలోని పలాసను ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా :ఎమ్మెల్యే శిరీష

ప్రజాభూమి పలాస:
పలాస-కాశిబుగ్గ మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ చెక్కల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిరీష పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన 80 స్వయం శక్తి సంఘాలకు రివాల్వింగ్ చెక్కులను అందించారు అనంతరం ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీని జిల్లాలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు మీ అందరి సహకారం అవసరమన్నారు.

మెప్మా - మహిళా సంఘాలకు చెక్కులు పంపిణి చేసిమరియు పారిశుధ్య కార్మికులకు పనిముట్లు -వస్త్రాలు పంపిణి చేశారు ఇందులో భాగంగా శాసనసభ్యురాలు పలాస నియోజకవర్గం పాల్గొన్నారు

# లోక్‌సభ ఎన్నికల డేటాసెట్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల డేటా సెట్‌ను (సమాచారం ) భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) గురువారం విడుదల చేసింది. లోక్‌సభ ఎన్నికలపై 42 గణాంక నివేదికలను, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ఒక్కొక్కటి 14 నివేదికలను వెల్లడించింది. పారదర్శకత, పరిశోధన లక్ష్యంగా 100 గణాంకాలను విడుదల చేశామని, అతిపెద్ద డేటా సెట్ విడుదల ప్రపంచంలోనే మైలురాయిగా నిలుస్తుందని తెలిపింది.

పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలు, రాష్ట్రాల వారీగా ఎన్నికల అధికారులు, పోలింగ్ స్టేషన్ల సంఖ్య, రాష్ట్రం / పార్లమెంటరీ నియోజకవర్గం వారీగా ఓటింగ్ శాతం, పార్టీల వారీగా ఓట్ల వాటా, లింగ ఆధారిత ఓటింగ్ వివరాలు, రాష్ట్రాల వారీగా మహిళా ఓటర్ల భాగస్వామ్యం, ప్రాంతీయ వైవిధ్యాలు, నియోజకవర్గాల డేటా, జాతీయ, ప్రాంతీయ / గుర్తింపు పొందని, స్వతంత్ర పార్టీల పనితీరు, గెలిచిన అభ్యర్థుల విశ్లేషణ, నియోజకవర్గం వారీగా ఫలితాలు సహా ఇతర అంశాలు ఈ డెటాసెట్ అందిస్తుందని తెలిపింది.లోక్‌సభ ఎన్నికల్లో 64.64 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకుని ప్రపంచ రికార్డు సృష్టించారని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) తెలిపింది.

ఎన్నికల కోసం దాఖలైన నామినేషన్ల సంఖ్య 2024లో 12,459 కాగా, 2019లో ఈ సంఖ్య 11,692గా ఉంది. అలాగే 2024లో 8,360 మంది అభ్యర్థులు పోటీపడగా 2019లో ఆ సంఖ్య 8,054గా ఉందని పేర్కొంది.పురుషులతో పోలిస్తే.. మహిళా ఓటర్ల భాగస్వామ్యం పెరిగిందని నివేదిక స్పష్టం చేసింది. పురుష ఓటర్లు 65.55 శాతం ఉండగా, మహిళా ఓటర్లు 65.78 శాతం ఉన్నారు.

2019లో 726 మంది మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, 2024లో ఆ




సంఖ్య 800 మందికి చేరుకుంది. డేటా ప్రకారం.. 2019 నుండి ట్రాన్స్‌జెండర్ల ఓటర్ల సంఖ్యలో 46.4 శాతం పెరుగుదల నమోదైంది. 2019లో 61,67,482 మంది విభిన్న ప్రతిభావంతులు ఓటింగ్ కోసం నమోదు చేసుకోగా, 2024లో ఆసంఖ్య 90 లక్షలుగా ఉంది. 2019లో 540 పోలింగ్ స్టేషన్‌లలో రీపోలింగ్ జరగగా, 2024లో కేవలం 40 పోలింగ్ స్టేషన్‌లలో రీపోలింగ్ జరిగింది.

# రంగా ఆశయాల కోసం రాధా ముందుకురావడంలేదు

## వంగవీటి రాధాపై తీవ్ర విమర్శలు చేసిన పోతిన మహేశ్

వంగవీటి రంగా 36వ వర్ధంతి సందర్భంగా విజయవాడతో పాటు పలు ప్రాంతాల్లో రంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. బెజవాడలోని చెరువు సెంటర్ లో ఏర్పాటు చేసిన రంగా వర్ధంతి కార్యక్రమానికి వైసీపీ నేత పోతిన వెంకట మహేశ్ హాజరయ్యారు. రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన... రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వంగవీటి రంగా అందరివాడుగా పేరు తెచ్చుకున్నాడని, కానీ రాధా మాత్రం ఆయనకు కుటుంబ వారసుడిగానే మిగిలుపోతున్నాడని అన్నారు. రంగా ఆశయాల కోసం రాధా ముందుకురావడంలేదని, కేవలం ఎన్నికల సమయంలోనే రాధా బయటికి వస్తున్నారని వ్యాఖ్యానించారు. "రంగా సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన వ్యక్తి... ప్రజా సమస్యలపై, కాపు సమాజ ఇబ్బందులపై మాట్లాడకపోవడం బాధాకరం. రాధా ఆలోచన ఏంటో అర్థం కావడంలేదు. కాపు వర్గం అణచివేతకు గురవుతున్నా స్పందించడం లేదు... కనీసం కాపు రిజర్వేషన్లపై ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. రంగా విగ్రహాలను ఆవిష్కరిస్తూ ఆయనకు తానే వారసుడ్నని చెప్పుకోవడం తప్ప రాధా చేస్తున్నది ఏమిటి? రంగా వారసులుగా మేం అనేక పోరాటాలు చేశాం... కానీ రాధా



మాత్రం బీసీ వర్గాల భవిష్యత్తును నాశనం చేసే వ్యక్తులతో చేతులు కలపడం దురదృష్టకరం. జిల్లాకు రంగా పేరు పెట్టాలని ఒక్క మాట మాట్లాడొచ్చు కదా... కనీసం వారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడైనా మాట్లాడకపోతే ఎలా! రాధా పదవి గురించి కాకుండా, ఇకనైనా తన తండ్రి రంగా ఆశయ సాధన కోసం కృషి చేయాలి" అని పోతిన మహేశ్ స్పష్టం చేశారు.

# ఉత్తారంధ్రలో ప్రజలను వణికిస్తున్న చలి వాతావరణం

ప్రజాభూమిప్రతినిధి, శ్రీకాకుళం
ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావరణం మారి పోయింది. వరుస అల్పపీడనాలతో కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణం కూల్ అయింది. దీంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఒకవైపు వర్షాలు మరోవైపు చల్లటి గాలులతో జనం వణుకుతున్నారు. ఇళ్ళ నుంచి బయటకి అడుగు పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ళల్లోనే ఉండిపోతున్నారు. ఇటీవల వరుసగా రెండు మూడు రోజులు ముసురుపెట్టగా తాజా రెండు రోజుల నుంచి చల్లటి వాతావరణమే జిల్లాలో నెలకొంది. అసలే శీతాకాలం ఆపైన వర్షాలు కురుస్తుండడంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. రాత్రి పూట మంచుకురుస్తుంది. పగటిపూట సూర్యుడు దర్శనమివ్వడం లేదు. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చలి వణికిస్తోంది.జిల్లాలోని మైదాన ప్రాంతాలతోపాటు తీర ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అమ్మో చలి అంటూ ప్రతి ఒక్కరు మాట్లాడుకుంటున్నారు. శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలు ప్రజలను చుట్టుముడుతున్నారు. చలి తీవ్రత అధికంగా ఉండడంతో సీజనల్ వ్యాధులు జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జ్వరాలతోపాటు జలుబు, దగ్గు తదితర అనారోగ్య సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. అలాకుండా ఆస్మా, బ్రాంకైటీస్ ,కీళ్ళ నొప్పులు వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధలు పడే వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చలితీవ్రత ఒక వైపు పెరగడం మరో వైపు సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండడంతో ప్రజలు ఆసుపత్రుల మెట్లు ఎక్కుతున్నారు. దీంతో ఆయా ఆసుపత్రులన్నీ కూడా పేషెంట్ల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యం



లోనే ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా చలిగాలు ఉండేటప్పుడు, వర్షాలు పడేటప్పుడు బయటకు రావద్దని వారు స్పష్టం చేసారు. నైరుతి,పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనప్రభావంతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం నుంచి ఆ ప్రభావం జిల్లాపై కనిపిస్తుంది. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కూడా ఓ మోస్తారు వర్షం కురుస్తుంది. ఒకవైపు అల్పపీడన ప్రభావం మరోవైపు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉండడం వల్ల కూడా వర్షాలు కురుస్తున్నట్లుగా వాతావరణ శాఖ చెబుతుంది.రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని కూడా పేర్కొంటుంది. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి బుదవారం ఉదయం వరకూ సరాసరి 3.7 మి.మీల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని రెండు మండలాలలో మినహా ఇతర 28 మండలాలలో కూడా వర్షపాతం రికార్డ్ అయ్యింది. అత్యధికంగా కొత్తూరులో 16.2 మి.మీల వర్షపాతం నమోదు కాగా తర్వాత వరుసగా పాతపట్నం, హిరమండలం, ఇచ్చాపురం, కంచిలి, మందస, సోంపేట, ఎల్.ఎన్.పేట తదితర మండలాలలో వర్షపాతం నమోదైంది. ఇతర మండలాలలో ఓ మోస్తారుగా వర్షం కురిసింది. వర్షాలు కొనసాగే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు సూచిస్తున్నారు.దీంతోపాటుగా బాగా కురుస్తున్న మంచుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఉదయం 9 గంటల అవుతున్నా సరే సూర్యోదయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాహనదారులు. ఏజెన్సీ ప్రాంతాలు అయితే మరి చెప్పనవసరం లేదు భారీగా పడుతున్న వర్షాలకు వాతావరణం మార్పులకు మన్యం మొత్తం మంచం పట్టింది. చూడ్డానికి ఈ పొగ మంచు ఆహ్లాదకరంగా ఉన్న అనారోగ్యాలకి కారణం అవుతున్నాయి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా గత నెల రోజులుగా పడుతున్న వరుస వాయుగుండంతో ప్రజలు ఉక్కిరిబిక్కులైపోతున్నారు. పండగ సీజన్ మొదలవడంతో రైతులకు పొలంలోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ప్రధానంగా మంచు కారణంగా పంటలు కూడా చాలా వరకు నష్టపోతాయి ఇప్పటికే కొన్ని పంటలను వర్షాల వల్ల ఇబ్బందులతో ఎదుర్కుంటే మరో పక్కన ఈ పొగ మంచు వల్ల చాలా వరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదేగాని కంటిన్యూగా అయితే మాత్రం రానున్న వేసవి కాలం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని చెబుతున్నారు. వృద్ధుల్లోని చిన్నపిల్లల్లో అయితే మాత్రం అనారోగ్య సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయంటూ వైద్యులు చుట్టూ పరుగులు పెడుతున్నారు ఉత్తరాంధ్రవాసులు.

# తప్పులు చేసి మనం ఓడిపోలేదు: ఆర్ కె రోజా

ప్రజాభూమిప్రతినిధి,నగరి :
మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఆర్కే రోజా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో తప్పులు చేసి మనం ఓడిపోలేదు.. కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం వల్ల ఓడిపోయాం అని రోజా అన్నారు. ఈసారి కచ్చితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని పార్టీ శ్రేణులకు ఆమె ధైర్యం చెప్పారు. గురువారం నగరిలో జరిగిన వైఎస్సార్ సిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏపీ సిఎం చంద్రబాబు నుద్దేశించి 'జైల్లో పెడతావా..? పెట్టుకో.. కేసులు పెడతావా? పెట్టుకో.. ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్..! ' అని సవాల్ విసిరారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది.. వడ్డీతో సహా తిరిగి ఇస్తామని' ఆమె కూటమి ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు.

ఈ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తల పేర్లను గుడ్ బుక్‌లో రాసి పెట్టుకుంటాం.. వారిని గుర్తుపెట్టుకుంటామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులందరూ ఎగిరెగిరి పడ్డారు.. మన ప్రభుత్వాన్ని దించేంతవరకు ఉద్యోగులందరూ కంకణం కట్టుకొని పనిచేశారు.



ఇప్పుడు ఈ ప్రభుత్వంలో వారే నరకయాతన అనుభవిస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు, చంద్రబాబుకు, లోకేశ్ కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి.

ఏపీ యువతకు ఉద్యోగాలు రాలేదు రోజా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆమె.. మనం తప్పులు చేసి ఓడిపోలేదు.. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆలీబాబా ఆరడజను దొంగల్లా మారిందని విమర్శించారు. ఏపీ ప్రజలకు నరకం అంటే ఎంటో కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు.. జగన్‌ను ఓడించి తప్పుచేశామని ప్రజలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.. పశ్చాత్తాప పడుతున్నారని వ్యాఖ్యానించారు.. సంపద సృష్టిస్తా అని చెప్పిన చంద్రబాబు అప్పుల మీద అప్పులు సృష్టిస్తున్నారు... ఎన్నికల ప్రచారంలో పచ్చ చొక్కాలు వేసుకుని, పచ్చ చీరలు కట్టుకుని నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ టిడిపి నేతలు అబద్ధాలు చెప్పారని ఆమె మండిపడ్డారు.

జగన్ బిజినెస్ మాన్ గా, పార్టీ అధినేతగా, ఫ్యామిలీ మెన్ గా సక్సెస్ అయిన వ్యక్తి అని ఆమె అభివర్ణించారు. మరోవైపు పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్దేశించి మన పార్టీలోని కొందరు చేసిన దిగజారుడు రాజకీయాల వల్ల ఎప్పుడూ అత్యధిక స్థానాలు గెలిచే జిల్లాలో ఈసారి గెలవలేకపోయామన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా భుమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పంతో సహా 14 స్థానాలను గెలుస్తామని రోజా ధీమా వ్యక్తం చేశారు.

3 | శుక్రవారం , డిసెంబర్ 27, 2024 Friday, December 27, 2024 | ప్రజాభూమి | కాకినాడ

# రెవెన్యూ సదస్సును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం లో ఉన్న గ్రామ పంచాయతీల లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీపీ ల సమైక్య అధ్యక్షుడు ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి బుజ్జి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని భద్రవరం గ్రామంలో స్థానిక సచివాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కుశరాజు అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులలో భాగంగా అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని అలా స్వీకరించిన అర్జీలపై సదస్సులో చర్చించి వీలైనంతవరకు అక్కడికక్కడే సమస్యకు పరిష్కారం చూపుతారని అన్నారు. గత ఐదేళ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. గత ప్రభుత్వం భూ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులను ప్రభుత్వం ఆదేశించిన నిర్దేశం ప్రకారం గ్రామ సభల్లో ఫ్రీహోల్డ్, 22ఏ కు సంబంధించిన భూములు, ఇతరత్రా భూ సమస్యలు, వివాదాలపై వినతులు స్వీకరిస్తారు. భూ సమస్యలను సుమారు 45 రోజుల్లోగా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ

### ఘనంగా సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు
### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి
### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు కాకినాడలో గురువారం ఉదయం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. అన్నవరం అధ్యక్షతన గోకులం, ఎస్. అచ్చుతాపురం,జన చైతన్య లేఅవుట్ పాకల వద్ద జండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా సిపిఐ జెండాను తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహించుకున్నామని, బడుగు,బలహీన, పేద,ప్రజల సమస్యలపై, కుల మతాలకతీతంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని, శ్రామికులకు అండగా ఉండే ఎర్ర జెండా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లోఆవిర్భవించిందని, వందేళ్లు పూర్తిచేసుకున్న చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు గడుస్తున్న ఒక్క పెన్షన్ తప్ప ఏ ఒక్క పథకము పూర్తిస్థాయిలో ఇప్పటివరకు అమలు చెయ్యలేదని, మున్సిపల్ కార్మికుల సమ్మెలో ఒప్పందం ప్రకారం కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును యధావిధిగా అమలుచేసి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ వందేళ్ళ సంవత్సరాల కేకును కట్ చేస్తూ పార్టీ సభ్యులందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జి. వెంకన్నబాబు, పార్టీ సభ్యులు మంత్ర, గురుదేవ్, లోవరాజు, భద్ర రావు, వెంకటేష్, నరసయ్య, దుర్గమ్మ, అప్పయ్యమ్మ, కుమారి, సత్యనారాయణ, అప్పన్న, సూరిబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పోరాట యోధుడు వంగవీటి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించిన వంగవీటి మోహన రంగా సామాజిక న్యాయానికై నిరంతరం పోరాడిన పోరాట యోధుడు అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మోహన్ రంగా 36 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వంగా, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని వారికి భూ పంపిణీ, అట్టడుగు వర్గాల సంక్షేమం తదితర సామాజిక అంశాలపై నిత్యం పోరాడిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రంగా తన రాజకీయ పనిలో ఎక్కువ భాగం సామాజిక న్యాయ సమస్యలపై దృష్టి సారించారని అన్నారు. భూ పంపిణీ కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో 1988 డిసెంబర్ 26న ఆయన హత్యకు గురి అయ్యారని తెలిపారు.పేద ప్రజలకు న్యాయం చేయడంలో ఎన్నడూ వెనకడుగు వేయలేదన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెడతామని అన్నారు.ఈసందర్భంగా అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్ ద్వారా 960వ రోజు పేదలకు అన్నదానం, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్అడపా జగదీష్ కర్రి వీరబాబు, ఫిరోజ్ ఖాసిమ్ టీడీపీ కార్యకర్తలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రం నేరుగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీ రాజ్ కు కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయించాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ సంస్థలకు కేంద్రం మంజూరు చేస్తున్న నిధులను కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దుర్వినియోగం చేస్తున్నాయని పార్లమెంటుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నివేదిక అందజేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల కు కేంద్రం ఇచ్చే నిధులను అప్రధాన పథకాలకు మళ్లిస్తున్నాయని ,నిధుల వినియోగంలో పారదర్శకత లేకపోవడం పట్ల పార్లమెంటరీ కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందని అన్నారు. ఇటువంటి పోకడలవలన పంచాయతీరాజ్ శాఖలు మౌలిక వసతుల కల్పనలో వెనుక పడ్డాయి అని అన్నారు .గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా వివిధ పథకాలకు కేటాయిస్తున్న నిధులు పగడ్బందీగా అమలు కావడానికి గాను కేంద్రం నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని అడబాల కోరారు.

# వైఎస్ జగన్ ఫ్లెక్సీలు చించివేత

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని సి. ఎస్. ఐ చర్చి సమీ పంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించి వే శారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు రోజులు పులివెందుల పర్యటనలో భాగం గా క్రిస్మస్ పండుగకు సిఎస్ఐ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేయు నేపథ్యంలో అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు అయితే 25వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలను చింపి వేయడంతో వైకాపా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీలను చించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# కడప మున్సిపల్ స్టేడియంలో ఘనంగా వెంకటేశ్వర స్వా మి కళ్యాణం

ప్రజా భూమి, కడప సిటీ:



గురువారం కడప మున్సిపల్ స్టేడియంలో శ్రీ గోవిందమాల భ క్తబృంద సేవా సమితి కడప శా ఖవారిఆధ్వర్యంలోనిర్వహించిన శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక ము,కళ్యాణం, గ్రామోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గా రి మాధవి,టిడిపి పొలిట్ బ్యూ రో సభ్యులు జిల్లా టిడిపి అధ్య క్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేక, హోమ కార్య క్రమంలో పాల్గొని శ్రీ వెంకటేశ్వ ర స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాధవి రెడ్డి ఆ భగవం తున్ని దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అయ రారోగ్యాలతో ఉండాలని, కడ ప నియోజకవర్గ ప్రజలకు ఆ మె ఐదు సంవత్సరాల పదవి కాలంలో ప్రజలకు ఆమె మంచి సేవ చేయాలని ఆ భగవం తున్ని ప్రార్థించారుఈ కార్య క్రమంలో భక్తులు,కడప ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జల్లికట్టు మా గ్రామంలో వద్దు బాబోయ్..!

### జిల్లా ప్రభుత్వ ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు..!

ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి మండలం, కొత్తశాశంబట్ల గ్రామస్తులు జల్లికట్టు మాకొద్దు బాబోయ్ అంటూజల్లికట్టు గ్రామం బయట నిర్వహించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీ, శాంతి భద్రతల ఎస్పీ లకువినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూమా గ్రామంలో గత 3 సంవత్సరాలుగా జల్లికట్టు నిర్వహిస్తున్నారు. ఈ జల్లికట్టు నూతన సంవత్సరం రోజునమా గ్రామంలో గత మూడు సంవత్సరాలుగ జల్లికట్టు నిర్వహిస్తున్నారు. ఈ జల్లికట్టు కారణంగా ముందు రోజు నుండి జల్లికట్టు పూర్తి అయ్యే వరకు గ్రామ ప్రజలు రాకపోకలు ఆగిపోతున్నాయి. అలాగే గ్రామస్తులు ఇంటి నుండి బయట రావడానికి పోవడానికి ఇబ్బందిగా వుంటుంది. మా గ్రామానికి చాలాసంవత్సరాల తర్వాత కొత్తగా సిసిరోడ్డు వేసారు. జల్లికట్టు జరగడం వలన రోడ్లపై ఎర్రమట్టి పోసి తరువాత వాటిని తీయకుండా అలాగే ఉంచుతారు. దీనిపై అధికారులకు విన్నవిస్తే వారు జె.సి.బి. సహాయంతో మట్టిని తొలగించే సమయంలో రోడ్డు మీద గుంతలు ఏర్పడతాయి. జల్లికట్టు జరిగిన ప్రతిసారి చాలా మంది గాయాలపాలైయ్యారు. మరియు ప్రాణనష్టం జరుగుతోంది. జల్లికట్టు జరుగు సమయంలో బయట నుంటి వచ్చిన జనాభా వలన ఇంటిలోని వస్తువులు, పెంపుడు జంతువులు, దొంగతనంపాలవుతున్నాయి. జల్లికట్టు అయిపోయిన తర్వాత వీధిలో ఉండే చెత్త, చెదారం, చెప్పులు, కెమికల్స్ కలిపిన రంగులు, త్రాగి పడేసిన మద్యం సీసాలను, తాగి కక్కిన దాన్ని శుభ్రం చేయడానికి ఆడవాళ్ళు చాలా ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. గ్రామంలోని కొంతమంది అతి ఉత్సాహం కారణంగా ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు.ఎద్దులు కట్టడం వలన పైపులైన్లు, కుళాయిలు, ఇంటిముందు గార్డెన్ వస్తువులు నాశనం చేస్తున్నారు. వీటిని ప్రశ్నిస్తే గ్రామస్తులపై మద్యం మత్తులో భూతులు మాట్లాడుతున్నారు. మా మాట వినకపోతే రోడ్డుకి అడ్డంగా మట్టి తోలించి రాకపోకలు నిలిపివేస్తామని వినాయక చవితి పండుగకు ఊరేగింపు మీ ఇంటి వద్దకు రాకుండా చేస్తామని బెదిరిస్తున్నారు.జల్లికట్టులో ఎద్దులు వదలడం వలన పంటపొలాలు పాడయిపోతున్నారు. పైన తెలిపిన కారణములు పరిశీలించి జల్లికట్టు గ్రామం మధ్యలో జరగకుండా ఊరి బయట నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలనిగ్రామస్తులు కోరారు.

# చింతలూరు నూకాంభికా అమ్మవారి ఆలయానికి కొత్త కళ

### ప్రాకార,ముఖ మండపాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
### ఆలయ అభివృద్ధికి పలు శంకుస్థాపనలు చేసిఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి ఆలమూరు





ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న నూకాంభికా అమ్మవారి ఆలయానికి కొత్త కళ వచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రారంభోత్సవ,శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యానందరావుకు ఆలయ అధికారులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సి జి ఎఫ్ మరియు మ్యాచింగ్ గ్రాంట్ కోటి అరవై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాకార మండపం మరియు ముఖ మండపాలను సత్యానందరావు ప్రారంభించారు.అలాగే దాతల సహకారంతో నిర్మించనున్న ఆలయ తూర్పు తూర్పు రాజగోపురం,ఆలయ పడమర రాజగోపురం, శ్రీ పోతురాజు గుడి, రేకు షెడ్డు లకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా విజయంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలో అభివృద్ధికి బాటలు వేసిందన్నారు.శోభాయమానంగా వెలుగుతున్న నూకాంభికా అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పూర్తి స్థాయిలో అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు,సేవలు అందించేందుకు కృషి చేస్తానని సత్యానందరావు చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి,ఆలయ అర్చకులు, సిబ్బంది, మండల నాయకులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతర సాధనతో విజయం తథ్యం

## రంగ స్పోర్ట్స్ అధినేత రంగబాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలని రంగ స్పోర్ట్స్ అధినేత, బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారుడు టి రంగబాబు తెలిపారు. స్థానిక శాంతినగర్ లో గల శ్రీ అగస్త్య విశ్వక్ క్యాంపస్ లో నూతనంగా ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఓటమి చెందినా నిరంతర ప్రయత్నం, సాధన తో పరిశ్రమిస్తే అది విజయంగా మారుతుందన్నారు. ఓటమి తర్వాత గెలవడానికి ప్రయత్నించడమే జీవితమని ఆయన తెలియజేశారు. విద్యలో రాణిస్తూ ఐఐటీలోను, నీట్ లోను ర్యాంకులు సాధిస్తున్న శ్రీ అగస్త్య విద్యార్థులు ఒక ప్రక్క కాంపిటేటివ్ పరీక్షలకు నిరంతరం తరగతి గదిలో పరిశ్రమిస్తూనే కొద్దిసేపు ఈ క్రీడా ప్రాంగణంలో ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసాన్నిపొందడానికి వీలవుతుందని రంగ పేర్కొన్నారు. శ్రీ అగస్త్య విద్యా సంస్థల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ అటు అత్యుత్తమ రీతిలో నిపుణులైన ఫ్యాకల్టీ తో విద్యాబోధన చేస్తూనే, మరో ప్రక్క విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. బాక్స్ క్రికెట్ స్టేడియం తరహాలో నిర్మించిన ఈ ప్రాంగణంలో క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులతో పాటు వారికి బోధించే అధ్యాపకులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారి మధ్య గురు శిష్య బంధం సానుకూలమైన రీతిలో ఉండేందుకు తమ విద్యాసంస్థలు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పీఈటీలు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కారు లో 10 కే. జి ల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్....

### కారు సీజ్ చేసిన ఏలేశ్వరం పోలీస్ .
### వివరాలు వెల్లడించిన పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఒరిస్సా ప్రాంతం నుండి కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు కే ఏ 51 ఎంహెచ్187 నెంబర్ గల స్కోడా కార్ లో 10.280 కేజీలు గంజాయిని అక్రమంగా బుధవారం సాయంత్రం తరలిస్తుండగా ఏలేశ్వరం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు బుధవారం అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరు పరిచినట్లు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు గురువారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ గంజాయి వ్యవహారానికి సంబంధించి డీఎస్పీ వెల్లడించిన వివరాలుఇలా ఉన్నాయి. బెంగళూరు విద్యాధరపురం లో వరదరాజ నగరం లో నయాజ్ పాషా అనే వ్యక్తి బుధవారం ఉదయం ఒరిస్సా ప్రాంతం నుండి బెంగళూరుకు తన భార్యతో 16 నెంబర్ జాతీయ రహదారిపై వెళ్తూ ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామ పంచాయతీ లోని సి పి ఎఫ్ ఫ్యాక్టరీ కి ఎదురుగా కారును ఆపి తన భార్యని కొడుతుండగా చూసిన ప్రజలు వారి మాటల్లోని అంతరార్థం ఎరిగిన వారు ఏలేశ్వరం పోలీసు కి సమాచారం అందించడంతో వెనువెంటనే పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు నేపథ్యంలో ఎస్సై రామలింగేశ్వర రావు తన సిబ్బందితో హుటా హుటిన ప్రాంతానికి చేరుకుని తనిఖీలు నిర్వహించగా ఆ కారులో 10.280 కేజీల గంజాయి సదరు ముద్దాయి అయినా నాయజ్ పాషా వద్ద ఉన్న 65 వేల రూపాయలు మొబైల్ ఫోన్ న్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ముద్దాయికి గంజాయిని సరఫరా చేసిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సమంత కంహార్ ని అరెస్టు చేయవలసి ఉందన్నారు. భార్యాభర్తల గొడవలు తీవ్రంగా గాయపడిన అతని భార్యని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందిస్తున్నామనిడి ఎస్ పి తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు డీఎస్పీ వెల్లడించారు. డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ యువత గంజాయి కి బానిసై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. గంజాయి తాగుతూ గంజాయి అమ్ముతున్న యువత ఇకనైనా గంజాయి కి దూరంగా ఉండాలని లేకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. గంజాయిని పట్టుకున్న ఏలేశ్వరం పోలీస్ ఎస్ఐ రామలింగేశ్వరరావుని, బి సూర్య అప్పారావుని సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరి రాజు అభినందించారు

# మల్లాడి ట్రస్టుకు కలెక్టర్ షన్మోహన్ సగిలి అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సేవా స్ఫూర్తితో కలెక్టర్ ఆశయంతో ముందుకు వెళు తూ ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు తరపున మార్షల్ ఆర్ట్స్, తైక్వాండో ఉచిత శిక్షణ అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం ట్రస్టు ప్రతినిధులు జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ షన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత శిక్షణ అందచేస్తున్న ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. బాలికల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపడంతోపాటు వ్యక్తిగత వికాసాన్ని పెంపొందించడానికి ఇటువంటి శిక్షణ దోహదపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మార్షల్ ఆర్ట్స్ అధ్యక్షుడు రాయుడు శ్రీనివాసరావు, కోచ్ ప్రత్యూష, దుర్గాప్రసాద్ తదితరులున్నారు. తమ ట్రస్టు తరపున మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించడానికి అవకాశం కల్పించిన కలెక్టరుకు మల్లాడి ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## వీరవాసరంలో వంగవీటి రంగా36 వ వర్థంతి వేడుకలు

ప్రజా భూమి, వీరవాసరం



పేద ప్రజల ఆశాజ్యోతి దివంగత వంగవీటి రంగ 36వ వర్ధంతి వేడుకలను గురువారం వీరవాసరం తూర్పు చెరువు గట్టు వద్దగల రంగా విగ్రహం వద్ద జిల్లా కాపు బలిజ ఒంటరి సంఘం అధ్యక్షులు గుండా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దివంగత వంగవీటి రంగా చనిపోయి 36 సంవత్సరాలు అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడానికి చేసిన రంగా కుమారుడు వంగవీటి రాధాకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోడి నరసింహ. బండి శ్రీను, జడ్డు పెద్దయ్య కామిశెట్టి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు



భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో పార్టీ మండల సమితి గురువారం ఘనంగా నిర్వహించింది. 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శత జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముందుగా పలు గ్రామాలను కలుపుకుంటూ వెలేరుపాడు ప్రధాన కేంద్రం వరకు సుమారు 150 బైకులతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ వేలేరుపాడు సెంటర్లో జెండా ఆవిష్కరించగా జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు వేలేరుపాడు పార్టీ కార్యాలయంలో, ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం ధారయ్య కన్నాయిగుట్టలో, మండల కార్యదర్శి బాడిస రాము భూదేవిపేటలో, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ ఇప్పలగుంపులో జెండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని 32 శాఖలలో ఆయా శాఖల ప్రతినిధులు ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. 100 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీలో పనిచేయడం ఎంతో గర్వించదగ్గ విషయంగా నాయకులు పేర్కొన్నారు. పేదవాడికి అండ సిపిఐ జెండా మారటం ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమాలు చేసి లక్షల కుటుంబాలకు మేలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ప్రజా సమస్యల పట్ల సిపిఐ చేసిన అనేక పోరాటాలను ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియజేశారు. భవిష్యత్తు రోజుల్లో కూడా పేదవాడికి భరోసాగా సిపిఐ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు పిట్ట వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, పేర్ల వెంకటేశ్వర్లు, బంధం అర్జున్, మడివి కామయ్య, సోడే ప్రసాద్, కంగాల గంగరాజు, బంధం నాగేశ్వరరావు, కరటం సీతామహాలక్ష్మి, కరటం దేశమ్మ, పిట్ట జయ, మడకం సునీత తదితరులు పాల్గొన్నారు.

## వాజ్పేయి ఆధ్వర్యంలో అనేక సంస్కరణ తీసుకొచ్చారు

### బిజెపి జిల్లా కార్యదర్శి- ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వాజ్పేయి ప్రధాని టైంలో అనేక సంస్కరణ తీసుకొచ్చారని బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ అన్నారు.దర్భ గూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి 100 వ పుట్టినరోజు వేడుకలు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రధానిగా ఆరు సంవత్సరాలు పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత వాజ్పేయికి దక్కుతుందని ఆయన అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం భారతరత్న బిరుదును ఇవ్వడం చాలా సంతోషమని ఆయన అన్నారు. నాటి నుండి నేటి వరకు భారతీయ జనతా పార్టీ దేశ ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండపల్లి ప్రసాద్. ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు గడ్డమునుగు సత్యనారాయణ. నాయకులు పులగం సుబ్బారెడ్డి. పి కోటిరెడ్డి. గెడ్డం రామకృష్ణ. శివ సాయి రాము తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట సస్యరక్షణపై రైతులకు అవగాహన సదస్సు.

ప్రజాభూమి బుట్టాయగూడెం.



మొక్కజొన్న పంటలో సస్యరక్షణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి డి. ముత్యాలరావు తెలిపారు. మండలంలోని లక్ష్మదుగూడెం, దొరమామిడి లలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో వ్యవసాయాధికారి ముత్యాలరావు మొక్కజొన్న పంటను రబీ సీజన్లో 3600 ఎకరాలు వరకు రైతులు సాగు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం మొక్కజొన్న ముక్క మొలిచే దశ నుండి వెన్ను తీసే దశ వరకు ఉన్నట్టు తెలిపారు. నాటిన పది నుండి 15 రోజుల్లోపు పురుగులు ఆశించడానికి ఎక్కువ అవకాశం ఉందని, ప్రస్తుతం కాండం తొలుచు పురుగు ఆశించినట్లు, కార్బో ఫ్యూరాన్ గుళికలు 3. %ఖస్త్రం% గుళికలు ఒక ఎకరానికి మొక్క సుడులలో వెయ్యాలని తెలిపారు. అదేవిధంగా తుప్పు తెగులు కూడా ప్రస్తుతం పంటని ఆశించిందని, తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే గనుక మాంకోజెబ్ 500 గ్రాముల మందును ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయుట ద్వారా తెగులును నివారించవచ్చని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి, తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, కుసుమ మరియు రైతు సోదరులు హాజరైనారు.

## భారతగడ్డపై ఎర్రజెండాకు వందేళ్లు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



భారతగడ్డపై ఎర్రజెండాకు వందేళ్లు... భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంతి ఉత్సవాలను స్థానిక మండల కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ మండల కన్వీనర్ చోడెం దుర్గ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల నాయకుడు బేతి కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆవిర్భవించబడిన జెండా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఎర్రజెండా అని 1925 నుండి 2024 వరకు అంటే 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందో సంవత్సరంలో అడుగుపెట్టిందని అన్నారు. ఈ ప్రయాణంలో అనేక పోరాటాలు, పేదప్రజల పక్షాన నిలబడి బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిందని తెలిపారు. . రాజ్యాంగాన్ని అవహేళన చేసి, ప్రజా పరిపాలన వ్యవస్థను కుంటుపరిచే వ్యవస్థలపై నిరంతరం ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈనెల 27వ తేదీ శుక్రవారం జరగబోయే నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెల్లం మునేశ్వరరావ, మడకం ప్రదీప్, దుర్గారావు, పండయ్య, సూరి చంద్రం, ముత్యాలమ్మ, దుర్గమ్మ, నాగమణి, సింగారమ్మ, రమణ, సాయి, వెంకటేశ్వరరావు, బాలు, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు దేహ దారిడ్యం తోపాటు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

### పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి





క్రీడలు దేహ దారిద్యం తోపాటు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని శాసనసభ్యులు బాలరాజు అన్నారు.పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పుట్టినరోజులు వేడుక సందర్భంగా మెగా క్రీడా సంబరాలు ఏర్పాటు చేశారు. నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు , జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలను వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్రికెట్ మరియు ఆర్చరీ క్రీడల్లో పాల్గొని క్రీడాకారుల ఉత్సాహపరచడం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల కూటమి అధ్యక్షులు, కూటమి నాయ కులు, కార్యకర్తలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం ద్వారా 983 సిసి రోడ్లు నిర్మాణం

**చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు ప్రారంభం జిల్లా కలెక్టర్ కె . వెట్రి సెల్వి , శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ వెల్లడి:**



ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట

ఏలూరు జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మొదట విడతగా 983 సిసి రోడ్ల నిర్మాణానికి 92.02 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం చింతలపూడి నియోజవర్గంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్థానిక శాసనసభ్యులు సొంగా రేషన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కామవరపు కోటలో రూ.70 లక్షలతో,ఆసన్న గూడెంలో రూ.60 లక్షలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్, శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ రెండు గ్రామాల్లో ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 983 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.92.02 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిలో చింతలపూడి నియోజకవ ర్గానికి 187 రోడ్లు పనులకు గాను రూ .19.03 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.పురోగతిలో ఉన్న పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

గురువారం చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభిం చడం జరుగుతుందని తెలిపారు. రెండో విడతలో డ్రైనేజీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు సమస్య లేకుండా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రోడ్లు నిర్మాణం కార్యక్రమం చేపట్టిందని సంక్రాంతికి జిల్లాలో మంజూరు చేసిన సిసి రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. సంక్రాంతి కల్లా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించమన్నారు.చింతలపూడి నియోజకవర్గంలో పల్లె పండుగ ద్వారా మంజూరు చేసిన సిసి రోడ్లు పనులను త్వరితగతిని పూర్తి చేయించిన శాసనసభ్యులకు, అలాగే గ్రామ ప్రజా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ప్రారంభించిన సిసి రోడ్ల నాణ్యతను కాలనీవాసులు అడిగి తెలుసు కున్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమం తో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనితెలిపారు. గత ప్రభుత్వం లో రాష్ట్ర అభివృద్ధి కుంటూ పడిందని తెలిపార. చింతలపూడి నియోజకవర్గ వెనుకబడిన ప్రాంతమైనందున జిల్లా కలెక్టర్ చొరవ చూపి రహదారి నిర్మాణానికి ఎక్కువ పనులు మంజూరు చేయించినం దుకు కలెక్టర్ వారికి ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.నియోజవర్గంలో మొదటి విడతగా మంజూరైన సిసి రోడ్ నిర్మాణాన్ని సంక్రాంతి నాటికల్లా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గం లో మూడు వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేశారని వాటికి టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేశారని అలాగే పార్లమెంటు సభ్యులు నిధుల నుండి ఒక కోటి రూపాయలు శాంక్షన్ ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టిగలిగామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఉచిత దీపం పథకం కింద మూడు సిలిండర్లను అందజేస్తుందని పేర్కొన్నారు. హౌసింగ్ కి సంబంధించి ప్రభుత్వం బిఎల్సి స్కీం కింద ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు.

అనంతరం శాసనసభ్యులు సోంగ రోషన్ కుమార్ పోలసిగూడెంలో రూ.70 లక్షలు, ఎర్రగుంటపల్లిలో రూ.30 లక్షలు, సీతానగరం రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం. వి. రమణ, పంచాయతీరాజ్ ఎస్సీ రమణమూర్తి, డ్వామా పిడి సుబ్బారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏస్ఈ త్రినాధ బాబు, తాహసిల్దార్ జోసఫ్, ఎంపీడీవోలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

ప్రజా భూమి ప్రతినిధి, చింతలపూడి





చింతలపూడి నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నట్లు సీఐ పీ అశోక్ చెప్పారు.ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ కె.నాగ ప్రభుకుమార్ ,ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల టి.నరసాపురం మండలం బందంచెర్ల గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా బంధంచెర్ల గ్రామమునకు చెందిన రాచప్రోలు అరుణ్ అను వ్యక్తికు సంబంధించిన నాటు సారాయి తయారీకి పనికి వచ్చే పులిసిన బెల్లపు ఊట ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు (1000) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను అటవీ ప్రాంతం శివారులో కనిపించగా దానిని పూర్తిగా ధ్వంసం చేసి సదరు వ్యక్తి పై స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు పరారీ కేసు నమోదుచేసినట్లు చెప్పారు.చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా నాగిరెడ్డిగూడెం గ్రామమునకు చెందిన భూక్యా బుజ్జి అను మహిళ వద్ద నుండి (5) లీటర్ల నాటు సారయిను స్వాధీన పరుచుకొని, ఆ మహిళను అదుపులో తీసుకొని, స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ప్లాస్టిక్ డ్రమ్ము లలో నిల్వ ఉంచిన (900) లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు చెప్పారు. నాగిరెడ్డి గూడెం గ్రామమునకు చెందిన పాత నాటు సారాయి కేసులో నిందితురాలు మరియు చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ వారు ముందు హాజరు పరచి బైండ్ ఓవర్ చేయబడిన భూక్యా బుజ్జి అను మహిళ నేడు నాటు సారాయి కేసులో మరల పట్టుబడగా , తహసిల్దార్ వారు ఆమె బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లంఘించి నందుకు గాను రూ:75,000/- అపరాధ రుసుము గా ప్రభుత్వమునకు చెల్లించ వలసినదిగా జరిమానా విధించడ మైనది. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇనస్పెక్టర్ బొగేశ్వరావు , ఎస్ఐ ఎండ్ .ఆరిఫ్ , స్థానఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి. ఎల్.నరసింహా రావు , అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాబంధువు బడేటి బుజ్జి

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు





ప్రజాసేవతో ఆత్మ బంధువుల్ని సంపాదించుకున్న ఘనత ఏలూరు మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జికే దక్కుతుందని పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఏలూరు జిల్లా పరిషత్ సెంటర్లోని రంగా కార్నర్లో మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి 5వ వర్ధంతి సందర్భంగా ఫ్లాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, కొలుసు పార్ధసారధి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జెడ్పి చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, మద్దిపాటి వెంకట్రాజు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసి విజయవాడ జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ తదితర అతిరథ మహారథులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత బడేటి బుజ్జి విగ్రహాన్ని మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి ఆవిష్కరించి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బడేటి బుజ్జి అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దివంగత వంగవీటి రంగా వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూడా ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడేటి కుటుంబ సభ్యులందరూ మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో బడేటి వెంకట్రామయ్య, ఎమ్మెల్యే బడేటి చంటి సతీమణి మీనా, దివంగత బడేటి బుజ్జి సతీమణి రేణుక, మామిళ్ళపల్లి పార్థసారథి, చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, ఎస్సెమ్మార్ పెదబాబు, ఎమ్మార్డీ బలరాం, బెల్లపుకొండ కిషోర్, బడేటి చంద్రహాస్, ఫ్లాష్ ప్రతినిధి యర్రంశెట్టి శ్రీనివాస్, సామర్ల వెంకట లక్ష్మి సాయి రంగారావు, సామర్ల విష్ణు రంగారావు, బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, దాసరి ఆంజనేయులు, పుప్పాల శ్రీనివాస్, ఘంటా ప్రసాదరావు, పెద్దిబోయిన శివప్రసాద్, కొట్టు మధు వెంకట్రావు, కొట్టు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కె ఆర్ పురం ఐటిడిఏ ఆధ్వర్యంలో పిసా గ్రామసభలు.

ప్రజాభూమి, బుట్టాయిగూడెం.



కోట రామచంద్రపురం, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, కుకునూరు, వేలేరుపాడు షెడ్యూల్ మండలాల్లో 175 పిసా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టరు పి ధాత్రి రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు పిసా గ్రామసభలు నిర్వహించుటకు మండల ప్రజా పరిషత్ అధికారి ద్వారా స్థలము, ప్రదేశముల నిర్ధారణ చేయనున్నట్లు చెప్పారు. 03-01-2025 తేదిన ఎన్నికల నిర్వహించి, అధికారులకు ప్రత్యేక శిక్షణ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కోటరామచంద్రాపురం, వై.టి.సి సెంటర్ నందు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు 01-01-2025 తేది నుండి 05-01-2025 తేది వరకు 175 పిసా గ్రామసభ గ్రామములు మరియు వాటికి అనుసందానముగా యున్న గ్రామాలయందు పీసా గ్రామ సభలకు ఉపాధ్యక్షుడు, కార్యదర్శి ఎన్నిక గురించి మండల ప్రజా పరిషత్ సిబ్బంది ద్వారా టామ్ టామ్ తో ప్రచారం జరగనున్నట్లు చెప్పారు. 07-01-2025 తేది నుండి 10-01-2025 తేది వరకు175 పిసా గ్రామసభ గ్రామముల యందు ప్రభుత్వం వారిచే ఎంపిక చేయబడిన అధికారుల చేత ఎన్నికల నిర్వహణ ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియ అంతటిలో సంభందిత మండల ప్రజా పరిషత్ అధికారిని ఎన్నికల పర్యవేక్షణ అధికారులుగా, ప్రణాళికాబద్ధమైన పనులు చేయవలసినదిగా అదనపు జిల్లా జాయింట్ కలెక్టరు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు అడ్వాన్స్ గా నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు, అనంతరం కాకినాడ లీలా కృష్ణ ఎంటర్ప్రైజెస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేకు అభినందన సత్కారం నిర్వహించి 2025 సంవత్సరంలో ఆయన తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులతో ఈ రాష్ట్రానికి ఎంతో సేవ చేయాలనిజగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన నాయకత్వంలో మేమందరం ప్రజాసేవలో ముందుకు నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు నూకరాజు, పేపకాయల నానాజీ, గొల్లపల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల సంఘాలు ఉత్పత్తి పరికరాలు తయారీ మెప్మా బజార్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం పురపాలక సంఘం పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా రాష్ట్ర మెప్మా ఎండి వారి ఆదేశాల మేరకు గురువారం మెప్మా ఆఫీస్ వద్ద మెప్మా అర్బన్ మార్కెట్ ( మెప్మా బజార్) కె వెంకటలక్ష్మి నిర్వహించడం జరిగింది. ఈ మెప్మా అర్బన్ మార్కెట్ ప్రతినెల జరుగుతుందని తెలియజేసినారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్ నందు మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఆహార ఉత్పత్తులు సబ్బులు, పెనాయిల్ సెంట్లు బ్లౌజులు కాటన్ చీరలు నైటీలు కుట్టిన లంగాలు గాజులు వన్ గ్రామ్ గోల్డ్ మసాలా పొడి ప్యాకెట్లు డెకరేటివ్ ఐటమ్స్ తదితర ఉత్పత్తులు స్టాల్స్ గా ఏర్పాటు చేసి కొనుగోదాలకు విక్రయించడం మరియు అందరికి ఉత్పత్తులు ను చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా శైలజ, ఉమ్మే సల్మా, శ్రీవల్లి లు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామం లో ద్వారపూడి చక్రరావు భార్య స్వర్గస్తులు అయినారు అని తెలిసి ఈ రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.గంధం శ్రీనివాస్, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, కాయల మణికంఠ, రేవూరి శ్రీనివాస్, నల్లబాబు ఇతరులు పాల్గొన్నారు

## మరిడమ్మా దేవస్థానం నికి వంటపాత్రలు వితరణ.

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం



దేవదాయ – ధర్మదాయ శాఖ పరిధిలోని పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానానికి భక్తులు వంటపాత్రలుగురువారం అందించారు. అమ్మవారి దర్శనము నిమిత్తం సుదూర ప్రాంతాలనుండి విచ్చేయుభక్తులకు ప్రతి ఆదివారము అన్నప్రసాదము వితరణ చేయడం తెలిసిందే. వంట తయారు చేయుటకు అవసరమైన వంటపాత్రలను గండేపల్లి వాస్తవ్యులు పసుమర్తి.సావిత్రి దేవస్తానమునకు వితరణ చేసియున్నారని ఈవో విజయలక్ష్మి తెలిపారు. అన్నవితరణకు భక్తులు విరివిగా విరాళములు చెల్లించి అన్నదాన కార్యక్రమమునకు సహకారములు అందించవలసిందిగా కోరారు.

## వెనకబడిన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన రంగా : ఖండవిల్లి లావరాజు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం వంగవీటి మోహన్ రంగ 36 వ వర్ధంతి సందర్భంగావెనకబడిన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన రంగా అని ఖండవల్లి లోవరాజు అన్నారు. ప్రజానాయకుడు, ప్రజల మనిషి మహనీయుడు, స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు పిఠాపురం నియోజకవర్గం ఇంచార్జి ఖండవల్లి లోవరాజు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా చాలా గొప్ప వ్యక్తి అని, ఆయన చేసిన సేవ, ఉద్యమాలు ఎప్పటికి మరువలేమన్నారు. ఆయన ఒక్క కాపు కులానికే నాయకుడు కాదని, అన్ని వర్గాలలో వెనకబడిన అన్ని తరుగతులవారికి అండగా ఎప్పుడు ఉండేవారని, ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన వాళ్ళు ఏ కులామో, మతమో చూడకుండా ప్రతీ ఒక్కరికి న్యాయం చేసేవారన్నారు. అలాగే 1986లో ఆయన చేసిన పోరాటం దళితుల ఇళ్లపట్టాల కోసం ఆయనకి ప్రాణహాని ఉందని తెలిసిన కూడా ఆయన దళితులకి అండగా ఉండి పోరాటం చేసిన గొప్ప మహొన్నత వ్యక్తిత్వం వున్న వ్యక్తి అని కొనియాడారు. ప్రస్తుతం మాత్రం అన్నదమ్ముల్లా కలిసివుండే దళితులు మధ్య కొన్ని రాజకీయ పార్టీలు చిచ్చు పెట్టి ఎస్సీ వర్గీకరణ పేరుతో విడదీస్తున్నారన్నారు. వంగవీటి మోహన రంగా ఆలోచన విధాముగా అందరికి సరిసమానత్వం ఉండాలని, లేని పక్షంలో ఉద్యమం చేసిన తప్పు లేదనేవారని ఆయన చేసిన ఉద్యమాలను గుర్తుచేశారు. అలాగే ఆయన స్ఫూర్తితో రేపు రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు వెనకపడ్డ ఏ కులాలుకైనా అన్యాయం జరిగితే బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరుపున తాము ఉద్యమిస్తాం అని హెచ్చరించారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తోనే దేశానికి సామాజిక న్యాయం

### 1వశత దినోత్సవ వేడుకల్లో సిపిఐ నాయకులు.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) భారతదేశంలో ఆవిర్భవించి ది26/122/024తేదినాటికి100 వసంతాలు పూర్తి చేసుకుటుంన్న సందర్భంగా స్థానిక ఉప్పాడ సెంటర్లో శాఖ రామకృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టడం జరిగింది పార్టీ సీనియర్ నాయకులు కేశవరం అప్పలరాజు పాల్గొని జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా అప్పలరాజు రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పోరాటపార్టీగా చరిత్మక విజయాలుచూసుకుంటే మరుపురాని మధురఘనలు ఏన్నోఉన్నాయి, భారత కమ్యూనిస్టు పార్టీదేశానికి స్వాతంత్ర పోరాటం దగ్గర నుండిభారతదేశంలోనిరుపేదకి కూడు గుడ్డ విద్య, వైద్యం కోసం శ్రమించి కార్మిక కర్షక శ్రమజీవుల, హక్కుల కోసం, భారతదేశంలో దోపిడీ వ్యవస్థను పారద్రోల డానికి దున్నేవాడిదే భూమి నినాదం తెచ్చిన పార్టీ ప్రతి పేద వాడికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని ప్రతిపాదన తెచ్చి దానిని సారాకార్థంచేయడానికిశ్రమించిన పార్టీ, ఇళ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం, ధరల నియంత్రణ, రవాణా చార్జీలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు నియంత్రణ , ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేట్ కారణం నివారించ పోరాడడం, దేశం సంక్షేమం, శాంతిభద్రతలు గాడితప్పే ప్రభుత్వపాలన సజీవంగా పరిపాలనకు తోడ్పాటు,గ్రామ పట్టణాల అభివృద్ధి, నిరుద్యోగుల యువతి యువకులకు ఉద్యోగ కల్పన కోసం, ఆరోగ్య భద్రత కోసం సామాజిక న్యాయం కోసం పోరాడిన పార్టీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కందవల్లి సుబ్బారావు, పెను మల్ల గోపాల్ రెడ్డి, డి వరప్రసాద్, పేపకాయల ప్రసాద్, సేలం వరలక్ష్మి, జాన్ పెట్రిక్ లెల్లిన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ఫుడ్ హబ్ గా తేటగుంట జంక్షన్

### సకల సదుపాయాలతో శ్రీ కృష్ణార్జున ఫ్యామిలీ రెస్టారెంట్

ప్రజా భూమి తుని



జాతీయ రహదారిలో భళా భళా నోరూరించే గోదావరి వంటకాలు ఆహా ఏమి రుచి తినరా మైమరిచి అన్నట్టు దాబాలు, రెస్టారెంట్లు భోజన ప్రియులను నోరూరించే శ్రీకృష్ణార్జన దాబా ఫ్యామిలీ రెస్టారెంట్ శుభారంభం అట్టహాసంగా జరిగింది.కోస్తా ప్రజలకు తేటగుంట రెస్టారెంట్లు పసందైన వంటకాలతో భోజన ప్రియులను అలలారిస్తున్నాయి.ఫుడ్ సెంటర్ గా పేరొందిన తేటగుంట జంక్షన్ సరసన మరో రెస్టారెంట్ చేరింది. సువిశాల విస్తీర్ణంలో సకల హంగులు ఆధునిక సొగసులతో గజ్జి అప్పలరాజు శ్రీ కృష్ణార్జన దాబా ఫ్యామిలీ రెస్టారెంట్ తెరుచుకుంది.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ యనమల దివ్య గోపీనాథ్ దంపతుల చేతుల మీదుగా శ్రీకృష్ణార్జన ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది మరికొన్ని విభాగాలను సీనియర్ తెలుగు దేశం నేత వై.ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ యనమల రాజేష్ ప్రారంబించారు. ఈసందర్భంగా యనమల రాజేష్ మాట్లాడుతూ తేట గుంట వంటకాలు పేరెన్నక గన్న ఫుడ్ సెంటర్ గా ఖ్యాతి గడించిందని ప్రయాణి కులకు సకల సదుపాయాలు కల్పిం చిన రెస్టారెంట్ అధినేత గజ్జి అప్పలరాజును అభినందిం చారు ఈకార్య క్రమం లో సీనియర్ నేతలు మోతుకూరి వెంకటేష్, సుర్ల లోవరాజు కోడా వెంకటరమణ, అరవిందవర్మ,అప్పన రమేష్, గజ్జి అప్పలరాజు ,గజ్జి రాంబాబు పోలి శెట్టి రామ లింగేశ్వర రావు, జక్కాన రాము నాయుడు,మంతిన గంగాధర్, సుర్ల బోడయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాథమిక వైద్యుల అవగాహనా సదస్సు

ప్రజా భూమి అన్నవరం




బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు అన్నవరంలో జరిగింది. కాకినాడ రాఘవ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ నెక్కంటి నగేష్,డాక్టర్ నెక్కంటి రాఘవ చౌదరి (కార్డియాలజీ)డాక్టర్ వల్లూరి లోకేష్( ఆర్థోపెటిక్ సర్జన్) పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది సభ్యులు హాజరు కాగా వారందరికీ ప్రస్తుత కాలంలో వివిధ వైద్య విభాగాలలోని నూతన చికిత్స విధానాలను, గ్రామీణ ప్రాంతాలలో వైద్యం అందించే ప్రాథమిక వైద్యులకు ప్రాథమిక చికిత్సను గురించి వివరించి రోగిని సరైన సమయంలో సరైన పద్ధతులు దగ్గర్లోని ఆసుపత్రికి ఏ విధంగా తీసుకువెళ్లాలో అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కర్రెడ్ల గణపతి రావు, అందే చిక్కు కొండ, సత్యనందం,వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మన తాతారావు, వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పి.వి.సత్యమూర్తి ఇతర మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంలో రాఘవ హాస్పిటల్ అధినేత డాక్టర్ నగేష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు నిరుపేదలకు అందుబాటులో ఉంటూ వారి కుటుంబంలో ఒకరిగా కలిసిపోతూ ప్రాథమిక వైద్య సేవలను అందిస్తున్న గ్రామీణ వైద్యులందరికీ కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. ఎవరూ కూడా పరిధిని మించి వైద్యాన్ని అందించవద్దని. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల ఆరోగ్యశ్రీ, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఈఎస్ఐ. వంటి పథకాలను 100 శాతం ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందించగలమని ఆ విధంగా అందరూ చేయడం ద్వారా సమాజానికి మరింత మేలు చేసిన వారు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు అందరూ కలిసి వైద్య విజ్ఞానాన్ని అందజేసిన వైద్యులకు మరియు సంఘ పెద్దలకు చిరు సత్కారాన్ని చేశారు.

## 192 దేశాల జాతీయ పతాకాలు సందర్శించినజె ఎన్ టీ యు కే విద్యార్థులు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జేఎన్టీయూకే కాకినాడ క్యాంపస్ నందు 192 దేశాల జాతీయ పతాకాలను పరివర్తన విద్యార్థులు సందర్శించారు. వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ వీటిని ఆవిష్కరించారు. దేశంలో మరెక్కడా లేని విధంగా వివిధ దేశాల జాతీయ జెండాలు ఒకేచోట ఏర్పాటు చేశారు.ప్రతి జెండా క్రింద క్యూఆర్ కోడ్ ఉంటుంది అది స్కాన్ చేస్తే ఆదేశ పూర్తి సమాచారం మనకు తెలుస్తుంది.ఇది ఔత్సాహిక విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈకార్యక్రమంలో మాజీ వైస్ చాన్సలర్లు ప్రసాద్ రాజు, పద్మరాజు పరివర్తన అధ్యక్షుడు వక్కలంక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వీధి బాలల పరిరక్షణ సంస్థ పరివర్తన పిల్లలు ఏకరూప వస్త్రాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్న ములికి సూరిబాబు: అభినందించిన యనమల దివ్య

ప్రజా భూమి తుని



పార్టీ సిద్ధాంతాలు ప్రభుత్వ పథకాలను ప్రజల ముందు తీసుకెళ్ళి తెలుగు దేశం పురోభివృద్ధి కోసం శ్రమించే కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.తెలుగుదేశం సభ్యత్వాల నమోదులో తుని మండలం హెచ్ కొత్తూరు గ్రామానికి చెందిన ములికి సూరిబాబు జిల్లాల్లోనే అగ్రగామిగా నిలిచాడు.పార్టీ ఏ పిలుపు ఇచ్చినా ముందువరుసలో పిలిచే సూరిబాబు సభ్యత్వ నమోదులో అదే దూకుడు చూపించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచాడు.ఈసందర్భంగా ములికి సూరిబాబును ప్రభుత్వ విప్ యనమల దివ్య సత్కరించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, దూలం మురళి కృష్ణ, బంటుపల్లి అన్వేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు జక్కాన రామునాయుడు,మంతిన గంగాధర్, సుర్ల బోడయ్య,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై పల్టీలు కొట్టిన వ్యాన్

ప్రజాభూమి తుని



తుని మండలం గవరయ్య కోనేరు జాతీయ రహదారిపై అదుపుతప్పి వ్యాను పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అదుపుతప్పి పడిపోతున్న తరుణంలో ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ కొట్టడంతో త్రుటిలో చిన్నపాటి గాయాలతో తప్పించుకున్నారన్నారు. ఈ ఘటనలో వ్యాను, స్కూటర్ సైతం దెబ్బతిన్నాయి. ఘటన ప్రాంతానికి తుని రూరల్ పోలీసులు చేరుకొని ప్రమాద వివరాలు ఆరా తీస్తున్నారు.

## ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న వాహనం సీజ్ చేసిన ప్రత్తిపాడు ఎస్సై

### ఎద్దులను ఉలిగోగుల గోశాలకు తర లింపు

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా తుని నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 8 ఎద్దులను పట్టుకుని ఆ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం తెలిపారు.పోలీసు వాహనాన్ని చూసి రాచపల్లి గ్రామం వైపు బొలెరో వాహనాన్ని అతి వేగంతో నడుపుతుండగా పట్టుకుని మండలంలో గల ఉలిగోగుల గోశాలకు ఎద్దులను తరలించినట్లు ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవులను, ఎద్దులను, గేదెలను నిర్బంధించి అక్రమంగా తరలించినట్లయితే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసికొంటామని ఎస్సై లక్ష్మీకాంతం హెచ్చరించారు.

## ఆ ఒక్కరోజూ మద్యం విక్రయాలు అపరూ.. ప్లీజ్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో మద్యం ఏరులై పారుతోందని తద్వారా రోడ్డు ప్రమాదాలకు అవకాశాలు ఉన్నాయని డిసెంబరు 31న మద్యం విక్రయాలు ఆపాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 31 రాత్రి యువకులు మద్యం సేవించి, పెద్ద పెద్ద టెంట్లు వేసి మరీ నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో, విచిక్షణ కోల్పోయి పెద్ద, పెద్ద వాహనాలతో వీధుల్లో, మెయిన్ రోడ్ పై కేకలు వేస్తూ ఒక వాహనంపై నలుగురు ఎక్కి, మద్యం మత్తులో హారను కొడుతూ వెర్రి కేకలు వేస్తూ ప్రమాదలకు గురౌతున్నారని, అనేక మందిని ప్రమాదలకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఆ ఒక్క రోజు మద్యం అమ్మకాలు ఆపనిమని కోరడంలో చాలా మంది యువతను ప్రమాధాల నుండి కాపాడి నవాళ్లమతామని అన్ని ప్రజా సంఘాలు విన్న వించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక, ఆర్పీఐ, ఐద్వా, యూటీఎఫ్, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయం లోఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన నాయకులు విజయరావు నరసింహారావు ఆధ్వర్యంలోపేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదవారి కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి పేదల గుండెల్లో కొలువైనప్రజానాయకులు, తరాలు మారిన తరగని చరిత్ర స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 36వవర్ధంతిలిసందర్భంగా వారిని స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, జనసేన జిల్లా ప్రధాన అజెండా కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, రఘుపతి శివ, మర్రి రమణ, పేరూరి భాస్కర్, ఇ.వెంకటేశ్వర్లు(ఇవిఎల్), బెల్లంకొండ గోపి, ఆకుల గురవయ్య, శాసనాల రంగనాథ్, తిరుపతయ్య, గొంవిందస్వామి, కాలంగి వెంకటేశ్వర్లు, బండి రాజా రమేష్, బెల్లంకొండ రామకృష్ణ, పిన్నెబోయిన శ్రీనివాసులు, బట్టగిరి మురళీధర్ రెడ్డి, దుగ్గి రామిరెడ్డి, న్యాయవాది ఉమ్మడి రవీంద్రా, మట్టం శ్రీను, ఈర్ణపాటి రమణ, ఈర్ణపాటి సుబ్బారావు, తిరుమలశెట్టి వీరయ్య, కంబం వెంకట రమణ, పిచ్చయ్య, శివ సింగ్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆవుల వెంకట్, యాదగిరి శివ, రాంబాబు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలసిన టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల.



ప్రజాభూమి మార్కాపురం

వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని.మార్కాపురం మెడికల్ కాలేజి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించిన శాసనాల.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను టిడిపి రాష్ట్ర పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం బుదవారం సాయంత్రం అమరావతి సెక్రటేరియట్ బ్లాక్-1 లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పశ్చిమ ప్రకాశానికి వర ప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు రూ 2,000 కోట్ల నిధులను మంజూరు చేయాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తిచేసి ఈ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అలాగే తాను పార్టీ ఆవిర్భావం నుండి గత 42 సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వచ్చానని, దాదాపు గా 40 సార్లు వివిధ అసెంబ్లీ ,పార్లమెంటు నియోజక వర్గాలకు పార్టీ పరిశీలకులుగా వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, కావున ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరారు.

## అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ కు ఘన స్వాగతం



ప్రజాభూమి, అనంతపురం

అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో గురువారం జిల్లా పర్యటనకు విచ్చేసిన అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీమతి విజయ సునీత ఐఏఎస్ ని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి ఘన స్వాగతం పలికారు.

## ఉపయోగపడే సంస్కరణలకే ప్రాధాన్యం

ప్రజా భూమి, రామచంద్రపురం



ప్రజలకు ఉపయోగపడే సంస్కరణలకే చరిత్ర లో ప్రాధాన్యం ఉంటుందని శ్రీ వెంకటేశ్వర యునివర్శిటీ పరిశోధన మరియు అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ నరసింహ గొల్ల అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాంశాల ప్రాంగణంలో గురువారం నుండి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ వర్క్ షాప్ ను ఘనంగా ప్రారంభించారు. పరిశోధన ప్రెజెంటేషన్ నైపుణ్యాలు" అనే అంశం పై నిర్వహిస్తున్న వర్క్ షాప్ మొదటి రోజు వక్తగా హాజరైన డాక్టర్ నరసింహగొల్ల మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో వక్తగా గల్గిటియాస్ యునివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ సమాచారాన్ని శోధించడం, గుర్తించడం మరియు నిర్వహించడం సరైన పద్ధతిలో తెలియపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన ప్రతినిధులు, ప్రొగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ కె. శరవణ కుమార్, కణశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, అదిసిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య, శ్రీ వెంకటేశ్వర యునివరిటీ డాక్టర్ మురళీధరన్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన రెవిన్యూ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవాలయాన్ని రెవిన్యూ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె.మమతశ్రీ మూలస్థానం ఎల్లమ్మ దేవాలయంలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయన ఆలయంలో జరుగుతున్న నిర్మాణం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి పొంగళ్ళ పెట్టేందుకు షెడ్డు కు చర్యలు తీసుకోవాలని, మండపము వద్ద గ్రిల్ ఏర్పాటు చేసుకోవాలని, కంకణాలు కట్టుకునేందుకు వచ్చే వారికి అమ్మవారి ముఖ మండపం వద్ద కంకణాలు కట్టే విధంగా ఏర్పాటు చేయాలని, అమ్మవారి దేవాలయానికి వచ్చేందుకు ఇరుకు రోడ్లు గా ఉన్నందున అమ్మవారి దేవాలయమునకుదక్షిణ వైపు ఉన్న జాగాతో చంద్రగిరి బైపాస్ రోడ్డు నుండి దేవాలయానికి నేరుగా రోడ్డు ఏర్పాటు కు సంబంధిత ప్రజా ప్రతినిధులతో గ్రామ పెద్దలతో మాట్లాడి రోడ్డు ఏర్పాటు చేసుకుంటే ఆలయం అభివృద్ధి అభివృద్ధి చెంది భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే. మమత, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు గోపీనాథ్, సునీల్ కుమార్ ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వంలో ప్రతి రెవిన్యూ సమస్యకు.పరిష్కారం చూపుతాఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలంలోని బోడపాడు. గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శాసనసభ్యులు కందుల.నారాయణరెడ్డి.పాల్గొన్నారు.ఈ రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా గౌరవ ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమిమ్.అన్సారీయాపాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రెవెన్యూ సదస్సులు డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని అన్నారు.అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించామని కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తామని కొన్ని సమస్యలను అధికారులు ఎంక్వయిరీ చేసి త్వరలోపరిష్కారం చూపిస్తారని ముటేషన్లకు ఎటువంటి రుసుము లేకుండా తక్షణ పరిష్కారం చూపిస్తామని అన్నారు.గతంలో దౌర్జన్యాలకు గురై భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని అన్నారు ఒక బోడపాడు గ్రామంలోని దాదాపు 75అర్జీలు వచ్చాయాని. తక్షణమే.ఈసమస్యలకు పరిష్కారం చూపుతామని అన్నారు.అనంతరం జోరువర్షంలో మార్కాపురంశాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా మార్కాపురం పట్టణ శివారులో ఉన్న చిన్నరాయుని పల్లి దగ్గర ఉన్న ఇందిరమ్మ ఫేజ్ -1,ఇందిరమ్మ ఫేజ్ -2 లో అసంపూర్ణంగా ఉన్న గృహాలను పరిశీలించారు.అనంతరం ఈకాలనీలకు ఏవిధంగా నీరు విద్యుత్ సైడ్ డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలో చర్చించారు .తదనంతరంమార్కాపురం పట్టణవాసులకు గృహ సదుపాయం కల్పించడానికి ఉద్దేశించిన అసంపూర్ణంగా ఉన్న జగనన్న కాలనీ ని మార్కాపురం మండలంలోని ఇడుపూరు గ్రామంలో సందర్శించారు.ఆయా కార్యక్రమలలో రెవిన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ప్రజా దర్బార్ జనసంద్రంతో నిండిపోయిన క్యాంపు కార్యాలయం

### వెలువెత్తిన అభిమానం.. జగనన్న కోసం ఆరాటం

### ప్రజాదర్బార్ లో కార్యకర్తలకు భరోసానిచ్చిన జగన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మో హన్ రెడ్డి గత పర్యటనలో కంటే ఈసారి ప్రజలు అభిమానులు ఎక్కువగా రావడంతో వైకాపా నాయకులలో తీవ్ర జోష్ కనిపించింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ప్రతి ఒక్కరిని పేరుపే రునా ఆప్యాయంగా పలుకరిస్తున్నడంతో అభిమా నుల ఆనందాలలో అవధులు లేకుండాపోయాయి. జగనన్న ఒక సెల్ఫీ కావాలన్నా అంటూ సెల్ఫీల కోసం ప్రాకులాడారు జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వచ్చిన జనాన్ని చూసిన పలువురు టిడిపి ప్రభు త్వం వ్యతిరేకం వల్లనే ఇసుకేస్తే రాలనంత జనం వస్తున్నారని పలువురు అభిప్రాయ పడ్డారు .ఏది ఏమైనాప్పటికీ వైయస్ జగన్ పర్యటన అటు నాయకులలో, ఇటు కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపిందని చెప్పవచ్చు పట్టణంలోని బాకరాపురం జగన్ క్యాంపు కార్యాలయంలో వైయస్. జగన్మో హన్ రెడ్డి మూడవ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమా న్ని నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి, జిల్లా , నియోజకవర్గాల నుండి పలు నాయకులు కార్యక ర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను, కార్యక ర్తలను, అభిమానులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన వినతు లను స్వీక రించి వారి సమస్యలను ఓపికగా వింటూ తాను న్నానని అధైర్య పడద్దని ధైర్యం చెప్పారు. కష్టాలు కొన్ని రోజులే రానున్న రాజ్యం మనదే అంటూ కార్యకర్తలకు భరోసా కల్పిం చారు.జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను కార్యక ర్తలను ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బార్ గేట్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో లోపలికి పంపించారు.

### క్యాంపు కార్యాలయంలో స్వల్ప ఉద్రిక్తత

అభిమానుల తాకిడి ఎక్కువై స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. జనాల తోపులాటలో కార్యాలయంలోని కిటికీల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక దశలో పోలీసులు జనాలను అదుపు చేయలేక చేతులెత్తేశారు. జనాల మధ్య తోపులాట ఎక్కువ అవ్వడంతో వీధి లేని పరిస్థితుల్లో పోలీసులు లాఠీచార్జి చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

## వంగవీటి రంగా 36వ వర్ధంతి సందర్భంగా పూల రమేష్ దివ్యాంగులకు బ్యాగుల వితరణ

### విలక్షణ ప్రజానాయకుడు వంగవీటి రంగా

### రాష్ట్ర కాపు సంఘం నాయకులు ముళ్లపూడి నాగేశ్వరరావు

ప్రజాభూమి, పులివెందుల



సాహసమే ఊపిరిగా,ఆత్మవిశ్వాసమే ఆలంబనగా, తానునమ్మిన సిద్ధాంతాల కోసం చివరిక్షణం వరకు పోరాడిన, బడుగు,బలహీన,కార్మిక వర్గాల ఆశా జ్యోతిగా కులమతాలకు అతీతంగా, పేదప్రజల సంక్షేమమే పరమార్థంగా భావించి, ప్రజాకంటకులతో పోరాడిన విలక్షణమైన ప్రజానాయకునిగా, పేరుతెచ్చుకున్న దివంగత వంగవీటి మోహనరంగా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే మనందరి తక్షణ కర్తవ్యమని, అత్యధిక ప్రజాదరణతో 1985లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ ప్రభంజనాన్ని తట్టుకొని ఎమ్మెల్యేగా విజయం సాధించిన వైయస్సార్ లాంటి అతికొద్ది మంది ప్రజానాయకులలో వంగవీటిరంగా ఒకరని, ప్రజల హృదయాలలో చిరస్మరణీయమైన స్థానం సంపాదించారని రాష్ట్ర కాపుసంఘం నాయకులు విజయవాడ ముళ్లపూడి నాగేశ్వర రావు పేర్కొన్నారు.స్వర్గీయ వంగవీటిమోహనరంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో అమ్మ సేవాసమితి అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగా సంస్మరణ సభకు ముఖ్య అతిథిగాహాజరైన నాగేశ్వరరావు, జిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, పులివెందుల బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ తదితరులతో కలిసి శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటిరంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం రంగా పవిత్రఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం అమ్మసేవాసమితి అధ్యక్షులు పూలరమేష్ బాబు సమకూర్చిన లగేజ్ బ్యాగుల ను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. 36 సంవత్సరాల తరువాత కూడా రంగా మీద చెరగని అభిమానంతో పులివెందులలో ఆయన సంస్మరణ సభను ఏర్పాటు చేసి, దివ్యాంగులకు చేయుతనం దించిన పూలరమేష్ బాబు మిత్రబృందాన్ని వారు అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్రకాపునాయ కులను పులివెందుల బలిజసంఘం ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనం తరం దివ్యాంగులకు మాంసాహార పోషకాలతో కూడిన (బిర్యానీ) అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కడపజిల్లా బలిజ,కాపుసంక్షేమసంఘం కన్వీనర్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రమణ దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వికలాం గుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డి, కడపజిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, ఉపాధ్యక్షులు వెంకటేష్ , శ్రీకృష్ణ దేవరాయ బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ , కార్యదర్శి ఆంజనేయులు, సింహాద్రిపురం మండల బలిజసంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర, పులివెందుల విద్యాప్రదాత పాలెం దొరస్వామినాయుడు మనవడు పాలెం శివశంకర్ నాయుడు, సంఘకార్యవర్గసభ్యులు సాగర్, ఏకాశి మహేష్, కృష్ణయ్య, పెద్దవీరయ్య, బ్యాటరీ ప్రసాద్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని కలసిన మండల ఉపాధ్యక్షులు.

ప్రజా భూమి, లేపాక్షి:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి తో పాటు పులమతి సర్పంచ్ అశ్వర్థ నారాయణ, హిందూపురం లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఉదయ్ కుమార్లు కలిశారు. తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్దిరెడ్డిని కలిసి వారు సత్కరించారు. అనంతరం హిందూపురం నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పరిస్థితులపై పెద్దిరెడ్డి తో వారు చర్చించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచిపట్టు ఉందన్నారు. అయితే హిందూపురంలో కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా వైకాపాకు కొంతమేర నష్టం వాటిల్లిందన్నారు. మిగిలిన ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని పెద్దిరెడ్డి నాయకులు సూచించారు. రాబోయే కాలంలో వైఖాపాకే విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. వైకాపా నాయకులు నియోజకవర్గంలో పరస్పర సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధికారం ఉన్నప్పుటి కంటే లేనప్పుడే నాయకులు సంయమనం పాటించాల్సి ఉందని పెద్దిరెడ్డి సూచించినట్లు వారు తెలిపారు .

## హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### -ఐద్వా సమావేశంలో మహిళా నాయకురాళ్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా నాయకురాళ్లు ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఇందిరాపార్క్ లో ఐద్వా సమావేశం చంద్రమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం.వి రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు దిల్షాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదో ఒక చోట మహిళలపై హత్యలు, అత్యాచారాలు అధికమయ్యాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే హిందూపురం ప్రాంతంలోని చిలమత్తూరు లో ఇద్దరు వలస కార్మికులపై సామూహిక అత్యాచార ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు పాలక పార్టీలు, అధికారులు ఉన్న చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల మహిళలపై హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా దేశంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసి మహిళలను వంటింటికి పరిమితం చేయాలని, మహిళలు చదువు కోరాదని సతీ సహగరమనం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మహిళలందరూ ఐక్యంగా ఉండి ఉద్యమాలు నడిపించాలని కోరారు. జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నాఎక్కడ చూసినా హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు, ఉచిత సిలిండర్, నెలకు రూ.1500, ప్రతి కుటుంబానికి ఇస్తామని, అదే విధంగా ఇల్లు, ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చి ఈ హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ కన్వీనర్ గా చంద్రమ్మ, కో కన్వీనర్ గా గంగమ్మలతో పాటు పలువురిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నాజియా, సరస్వతీ, నసీం తాజ్, సుమేరా, సల్మా, షకీలా భాను, అరుణమ్మ, శైలజ, సానియా, హాసీనా తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆదర్శాలను కొనసాగిద్దాం

### -సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజా సమస్యల పరిష్కారం కోసం అశువులు బాసిన సిపిఐ నేతల ఆదర్శాలను కొనసాగించేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. హిందూపురం పట్టణంలోని సిపిఐ కాలనీలో గురువారం సిపిఐ పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ మాట్లాడుతూ, సిపిఐ 1925వ సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ వందో సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు కార్మికులు, రైతులు, పేద ప్రజల సమస్యల పైన రాజీ లేనటువంటి పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాలను భూమిని పేదలకు పంచినటువంటి చరిత్ర సిపిఐకే దక్కుతుందన్నారు. భూ పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలని పెద్ద ఎత్తున ప్రభుత్వాలపై పోరాటం ద్వారా ఒత్తిడి తెచ్చి ఆ కార్యక్రమాల్ని చేపట్టే విధంగా సిపిఐ చేసిందని తెలిపారు. సిపిఐ పార్టీలో పనిచేసిన అమరవీరుల యొక్క త్యాగాలను వారి యొక్క ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్,కార్యవర్గ సభ్యులు బాబు,చౌళూరు రవికుమార్, సమీవుల్లా, కమల్ భాష, చలపతి, నాయకులు నౌషాద్, జియా జిలాన్, చాంద్ బాషా, శ్రీనివాసులు, లింగప్ప, సాబీరా, మున్ని, ముంతాజ్, పర్వీన్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా హృదయ పేటలో బ్రెడ్, స్వీట్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

కసలపాడు మండలంలోని హృదయ పేటలో గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా సుమారు 60 కుటుంబాలకు బ్రెడ్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ క్రిస్మస్ కు టిడిపి నాయకుడు స్వామి రంగారెడ్డి ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ముందుగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంతు, నీటి సంఘం ప్రెసిడెంట్ కొత్తపల్లి చిన్న రంగారెడ్డి, మాజీ సర్పంచ్ బోయిళ్ళ బాల వెంకటరెడ్డి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు ఏసుక్రీస్తు అందించిన శాంతి మార్గంలో నడిచేందుకు బాల యేసు అవతరించాలన్నారు. ప్రజలందరూ సుఖశాంతాలతో మెలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హృదయ పేట గ్రామ టిడిపి నాయకులు వెంగయ్య, బాబు, బాలరాజు, వెంకటయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల పట్టణంలో ఘనంగా సిపిఐ శతజయంతి వేడుకలు

### సిపిఐ 100 సంవత్సరాల వేడుకల్లో అభాగ్యులకు అన్నదానం






ప్రజాభూమి పోరుమామిళ్ల:

పేద,బడుగు బలహీన, వర్గాల కోసం, కార్మిక కర్ష కుల పక్షాన ,స్వాతంత్ర పోరాటంలో అగ్రస్థానంలో భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీ ఉన్నదని, సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ , ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ లు భారతదేశంలో సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో పేదల పక్షాన నిలబడి, కార్మికుల పక్షాన పోరాటం చేయడం, పేదల కోసం గుడు గుడు కోసం ఉద్యమం చేయడం, ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం చట్టాలు తీసుకురావడం, స్వాతంత్ర పోరాటంలో జైలు జీవితం గడిపి ప్రాణాలు అర్పించి , భారతదేశ చరిత్రలో ఓట్లు సీట్ల కోసం కాకుండా ప్రజలే ఊపిరిగా ఉద్యమమే పోరాటంగా పనిచేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. సీపీఐ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో పురుడు పోసుకొని , బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ అన్నారు . అనంతరం కేకులు కట్ చేసి అందరికి పంచడం , మిఠాయిలు పంచడం జరిగినదిఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కోడూరు కేశవ, జాకోబ్, సనమాల చెన్నయ్య, సునీల్, ఫిరోజ్, వీరయ్య, నారాయణ, అస్సాన్ వల్లి, బెల్లం బాషా, రవీంద్ర, చంద్ర, షాహిదా, ఆదెమ్మ, బాలమ్మ, శ్రీనివాసులు, రంగాచారి, . మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

ప్రజాభూమి, వేంపల్లె



రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్తుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామ సభలో దాదాపు 700 ఎకరాలకు ఒన్ బి, ఆడంగల్ రావడం లేదని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి దృష్టికి రైతులు తెచ్చారు. ఓన్ బీ, ఆండగల్ రాని కారణంగా ఇన్సూరెన్స్ కు చెందిన భీమా చెల్లించేందుకు పలువురు రైతులు అవస్థలు పడుతున్నట్లు గ్రామ సభలో అధికారులకు తెలిపారు. అలాగే క్రాఫ్ రుణాలకు రెన్యూవల్ చేయాలన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే వలన రైతులకు ఇబ్బందులు వచ్చినట్లు చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలు పెట్టి రైతుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపినట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు కూడ రైతులు ఇచ్చిన పిర్యాదులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం తహశీల్దారు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పిర్యాదు చేసిన సమస్యలకు జనవరి 1వ తేదీ తర్వాత పరిష్కారం చూపుతామని చెప్పారు. అలాగే రెవెన్యూ సిబ్బందికి రైతులు కూడ సహకరించాలని చెప్పారు. భూ సమస్యలు ఉన్నప్పుడు రైతులు కూడ సహకరిస్తేనే త్వరితగతిన సమస్యలు పరిష్కరం అయ్యేందుకు అవకాశం ఉందని చెప్పారు. అనంతరం రైతులు భూ సమస్యలకు చెందిన వినతిపత్రాన్ని తహశీల్దార్ హరినాథ్ రెడ్డికి అందజేశారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నామా వేమా కుమార్, డక్కా రమేష్, గ్రామ రైతులు పక్కిరారెడ్డి, లక్ష్మి నారాయణ, జయరాం, శ్రీనువాసులురెడ్డి, రోషిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సర్వేయర్ గంగయ్య, విఆర్ఓలు పాల్గొన్నారు

## కాపుల కొదమ సింహం వంగవీటి మోహన రంగా

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లి లోని తన కార్యాలయంలో వంగవీటి మోహన రంగా 36 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు దాసరి రవిశంకర్ మాట్లాడుతూ బెజవాడ అంటే ఒకటి దుర్గమ్మ అని, రెండు వంగవీటి మోహన రంగా అని అన్నారు . ప్రజా నాయకుడు, పేదల పెన్నిధిగా పేరుగాంచారని చెప్పారు. 1988 డిసెంబర్ 26 న ఉద్యమం చేస్తూ వీర మరణం పొందారని చెప్పారు. నేటి తరానికి ఆయనొక నమ్మకమని , రేపటి తరానికి ఆయన ఆదర్శమని చెప్పారు. మోహన రంగా ఆశయా లను ముందుకు తీసుకెళతామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు శాంతమ్మ, కుళాయప్ప, లక్ష్మీ నారాయణ రెడ్డి,చెన్న క్రిష్ణా రెడ్డి, నారాయణ, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ చార్జీల పెంపు పై వైఎస్ఆర్సీపీ పోరుబాట

### పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### పోరుబాట కార్యక్రమంలో పాల్గొననున్న ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం బాదిన విద్యుత్ పెంపు పై వైకాపా పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనుంది. శుక్ర వారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వైకాపా పార్టీ పోరుబాట కార్య క్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్. మనోహర్ రెడ్డి,వైయస్.మదనమోహన్ రెడ్డిలు హాజరై పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి పూలంగళ్ళ సర్కిల్ వరకు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్ నాయకులు, కుల సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా పార్టీ పిలుపునిచ్చింది. పోరుబాటకు వచ్చిన కార్యకర్తలకు,నాయకులకు ఉదయం 9 గంటలకు పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అల్పాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

## మెప్మాలోని ఆర్పీలకు మూడు నెలల పెండింగ్ జీతాలు తక్షణం ఇవ్వాలి

### ఏఐటీయూసీ డి డి జె సెక్రటరీ కేసి బాదుల్లా

ప్రజాభూమి,కడప సిటీ :




గురువారం స్థానిక హెూచిమిన్ భవనమందు రిసోర్స్ పర్సన్లు లవేతనాలు సక్రమంగా నేల, నె లఅందక విలవిల్లాడుతున్నారని, ప్రభుత్వం అందిస్తున్న అర కొర వేతనాలతో కుటుంబ ఆర్థి క అవసరాలను తీర్చుకోలేక అ వస్థల పాలవుతున్నారని, తక్ష ణమే పెండింగ్లో ఉన్న వేతనా లువిడుదలచేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి.బాదుల్లా డిమాండ్ చేశారు.ఆర్పీలకు నెలలుగా జీ తాలు అందక పండుగలు ఎలా జరుపుకోవాలని అల్లాడిపోతున్నారు. క్రిస్మస్ పండుగ ముగిసి కొత్త సంవత్సరంతో పాటు సం క్రాంతి పండుగ కూడా దగ్గరలో నే ఉండడంతో చేతిలో చిల్లి గ వ్వ లేక ఆర్పీలు అప్పుల కోసం పరుగులు తీయాల్సి వస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగానగర పాలక, పుర పాలక పట్టణాల పరిధిలో సుమారు ఆరు వేల మందికి పైగా ఆర్పీలు విధులు నిర్వహిస్తున్నారని,వీరికి ప్రభుత్వం ప్రతినెలా ఎనిమిది వేల రూపాయల గౌరవ వేతనంతో పాటు మరో రెండు వేల రూపా యలు అప్లోడ్ చేసిన దరఖా స్తును బట్టి చెల్లిస్తుంటారు. అ యితే సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలకు సంబంధించి జీతాలు పెండింగ్లో ఉండడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోందనిఆవే దనవ్యక్తం చేశారు. మూడుసంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకున్న ఆర్పీ, యనిమేటర్లను తొలగించాలని ఇచ్చిన కాలపరిమితి సర్క్యులర్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యనిమేటర్లపై రాజకీ య వేధింపులు, తొలగింపులు పెరిగి పోయాయని విమర్శిం చారు. పేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పా టు ప్రభుత్వ కార్యక్రమాలకు, మంత్రుల సమావేశాలకు, డ్వా క్ర మహిళలను,ప్రజలను సమీ కరించడంలో కీలక పాత్ర వహి స్తూ ప్రభుత్వానికి మరింత మంచిపేరు తెచ్చేలా ఆర్పీలు సేవ లు అందిస్తున్న, సకాలంలో జీ తాలు అందక పోవడంతో అనే క ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తునదన్నారు.క్షేత్ర స్థాయిలో సర్వేలు, ఇతర ప్రభుత్వ కార్య క్ర మాల్లో రిసోర్స్ పర్సన్లు వి ధులు నిర్వహిస్తున్న పొద్దస్తమా నం కష్టపడ్డ అరకొర వేతనాలు అందిస్తుండడంతో నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెప్మా రిసోర్స్ ప ర్సన్లకు కనీస వేతనాలు అం దించాలని ఆయన డిమాడ్ చేశారు. ఈసమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఉద్దే మద్దిలేటి, జిల్లా కార్యదర్శి కె లింగన్న,నాయకులు ఈశ్వర య్య పాల్గన్నారు.

## టిడిపి,వైకాపా దొందూ దొందే.ఒక వైపు బాదుడు,మరొక వై పు అప్పులు

### స్వర్ణాంధ్ర అంటే ఇదేనా?
### ఇదేనా సంపద సృష్టించడం అంటే?
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి
### రాజ్య సభ మాజీ సభ్యులు ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి.

ప్రజా భూమి, కడప సిటీ :




గురువారం కడప లో జిల్లా కా ంగ్రెస్ కార్యాలయంలో మీడి యా సమావేశంలో మాట్లాడు తూ చంద్రబాబు ప్రభుత్వం బాదుడు ప్రభుత్వంగా,వీర బాదుడు బాదడంలో,అప్పులు చేయడంలో వైకాపా,టిడిపి దొం దూ దొందే అని ఆయన అన్నా రు.ఈ ఆరు నెలల కాలంలో అ నేక విధాలుగా ప్రజలపై భారం మోపిందన్నారు. సర్దుబాటు చా ర్జీల పేరుతో విద్యుత్ వినియో గదారుల పై రు పది ఐదువేల నాలుగు వందలఎనబయ్ఐదు కోట్ల అదనపుభారం మోపింది. త్వరలోగ్రామాలు,పట్టణాలు,నగరాలలోభూములు,నివా స,వాణిజ్య భవనాలు,అపార్ట్మెంట్లు, ప్లాట్ లపై ఇరవై శాతం రిజిస్ట్రే షన్ చార్జీలు పెంచబోతోంది.ప ట్టణాలు,నగరాలలో నీటి సర ఫరా పై యూజర్ చార్జీలు విధించబోతోంది.వస్తువుల పై ఒక శాతం వరద సెస్ విధించాలని నిర్ణయించింది.అప్పుల విషయంలో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందిఅన్నట్లుంది. టిడిపి కూటమి ప్రభుత్వం రు.కూటమి అధికారంలోకి వ చ్చిన తొలి ఏడు నెలల్లోనే 50వేల కోట్లు అప్పు చెసింది. ఈ24-25 ఆర్థిక సంవత్సరంలో రు 90,443కోట్ల అప్పు చేస్తామని బడ్జెట్ లోనేపేర్కొంది. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంటు రూపంలో నిధులు ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం ఆ పని చేయకుండాఅప్పుకోసంప్రాకులాడడం గర్హనీ యం. ప్రపంచ బ్యాంకు నుంచి రు 6790 కోట్లు, ఏషియన్ అభివృద్ధి బ్యాంకు నుంచి రు ఆరువేల ఏడువందల 96 కోట్లు,హడ్కో నుంచి రు పదకొండు వేల కోట్లు,కెఎఫ్వై బ్యాంకు నుంచి రు యిది వేల కోట్లు అమరావతి కోసం అప్పు తెచ్చు కోవాలని కూటమి ప్రభు త్వం నిర్ణయించడం శోచనీ యం. స్వర్ణాంధ్ర అంటే ఇదేనా? సంపద సృష్టించడం అంటే ఇదేనా? అని తులసి రెడ్డి ప్రశ్నించారు.ఈ సమావేశం లో కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తా ర్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మా మిళ్ళ బాబు, మాజీ నగర మ హిళా అధ్యక్షురాలు నాగరత్న గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభించబడిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

ప్రజాభూమి ఒంటిమిట్ట:




చిన్న కొత్తపల్లి గ్రామంలో ఆచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయల విద్యార్థులు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు రావెప్ ప్రోగ్రాం లో భాగంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని (జాతీయ సేవ పథకం ) ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న కొత్తపల్లిలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులు డాక్టర్.కె అంకయ్య కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యలను అదేవిదంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమం లో భాగంగా చేయాల్సిన పనుల గురించి తెలియచేయడం జరిగింది. విద్యార్థులలో విద్యను అర్జించెడమే కాకుండా సేవ భావన కలిగి ఉండడం వాళ్లు ఇతరులకు సహాయం చేయాలి అనే భావన కలిగి ఉండాలి అన్నారు. దీని ద్వారా నాయకత్వ లక్షణాలను కూడా పెంపొందించుకోవచ్చు అని ఈ సభాముఖంగా మాట్లాడడం జరిగింది. అదే విదంగా మా ఎన్ఎస్ఎస్ స్పెషల్ గైడర్ శాంతి మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులకు ఇక్కడ వసతి కల్పించి వారికీ తోడు ఉండి వ్యవసాయ మెలకువలను నేర్పించి తోడ్పాడినందుకు ఈ గ్రామ రైతులకు ధన్యవాదములు తెలియచేయడం జరిగింది. వాణి మాట్లాడుతూ కూడా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం యొక్క స్లోగన్ గురించి వివరించారు. ఎఫ్ పి ఓ చైర్మన్ సుబ్బారాయుడు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనుభవాలను సభా ముఖంగా తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చెరువు చైర్మన్ కట్టా వెంకటరమణ గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడప న్యాయవాదుల సంఘం నిరసన :దీక్షకు మద్దతు ప్రకటిం చిన డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :




కోర్టును కడప లో ఉన్నదాన్ని అలాగేకొనసాగించాలని, కడపనుంచి తిరుపతికి తరలిస్తూ జారీ చేసిన నోటా నల్బయి ఐదు జీవో ను రద్దుచేయాలంటూ కడప న్యాయ వాదుల సంఘం గత ఇరవై రో జులుగా కడప జిల్లా కోర్టు ముందు నిరసన దీక్ష చేస్తోంది.ఆ సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్ట ర్ ఎన్ తులసి రెడ్డి గురువారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగాతులసిరెడ్డిమాట్లాడుతూ చంద్ర బాబు ప్రభుత్వం ఒక వైపు మాటల్లో వికేంద్రీకరణ అ ంటూనే మరొక వైపు చేతల్లో కే ంద్రీకరణ వైపు మొగ్గు సూపడం శోచనీయమన్నారు. కడపలో ఎన్నో సంవత్సరాల నుంచి వున్న ఎన్ డి పి ఎస్ కోర్టును తిరుపతికి తరలించాలని నిర్ణ యించడం బాధాకరం అన్నారు .కడప జిల్లా మీద చంద్ర బాబు కక్ష కట్టినట్లు కనిపిస్తోంది. కేంద్రప్రభుత్వం జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక వాడకు మంజూరు చేసిన ఎం ఎస్ ఎం ఈ సాంకేతి క శిక్షణా కేంద్రాన్ని ఇటీవలనే అమరావతికి తరలించింది.పు లివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీకి కేంద్ర ప్రభుత్వం మం జూరు చేసిన 50 ఎం బి బి ఎస్ సీట్లు వద్దని చంద్ర బాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది.కడప లో వున్న ఏ పి జి బి ప్రధాన కార్యాలయాన్ని అమ రావతికి తరలించాలని నిర్ణయించడం గర్హనీయం.కడప-రాయచోటి-మదనపల్లి- బెంగలూరు నూతన రైలు మార్గం పనులు మధ్యలో నిలిచిపో యాయి. క డప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మా ణం కాలేదు.ఇవన్నీ చాలక ఇ ప్పుడు ఎన్ డి పి ఎస్ కోర్టును కూడా కడప నుంచి తిరుపతికి తరలించాలని నిర్ణయిం చడం గర్హనీయం అని తులసి రెడ్డి ని ప్పులు చెరిగారు. ఈ నిరసన కార్యక్రమం లో కాంగ్రెస్ నాయ కులు చెప్పలి పుల్లయ్య, ప్రసా ద్ గౌడ్,అమర్ నాథ్ రెడ్డి, ఉత్త న్న,వినయ్ తదితరులు పాల్గొ న్నారు.

## బైకు ఢీ కొట్టిన ఘటనలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మండలం ఎర్రిపల్లె బస్టాండ్ సమీపంలో ఈ నెల 19న జరిగిన బైకు ఢీ కొట్టిన ప్రమాదంలో గాయపడిన కాకర్ల చంద్రశేఖర్ రెడ్డి(63) అనే వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. వీరపునాయన పల్లె గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ ఆచారి పులివెందుల నుంచి తన స్వగ్రామం వీరపునాయనపల్లెకు ద్విచక్ర వాహనంలో అతివేగంగా వెళుతూ చంద్రశేఖర్ రెడ్డిని ఢీకొట్టాడు దీంతో చంద్రశేఖర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు చికిత్స నిమిత్తం చంద్రశేఖర్ రెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు కడప రిమ్స్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణ మేజర్ సర్పంచ్ ఎనమల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వంగవీటి రంగా 36 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు వంగవీటి రంగా ఎనలేని సేవలు చేశారని అటువంటి మహనీయుని వర్ధంతి సందర్భంగా ఆయను స్పంరిచుకొవడం మా అందరి అదృష్టం అన్నారు ప్రతి ఒక్క యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్య, కూల్ డ్రింక్స్ షాప్ వెంకటసుబ్బయ్య, భైరవ స్వామి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నరేష్, చెన్ను రమణ, చొక్కం లక్ష్మణరావు, జనసేన నాయకుడు లక్ష్మయ్య, నగిరి రమణయ్య, బాలు, రామ్మోహన్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రజాదర్బార్

ప్రజా భూమి కడప సిటీ :

కడప నియోజకవర్గ ప్రజల స మస్యల పరిష్కారానికై కడప ఎమ్మెల్యేప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి నిర్వహిస్తున్న ప్ర జా దర్బార్ కార్యక్రమం ఈరోజు ఎమ్మెల్యే స్వగృహంలో పోలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్వహిం చినారు. ఈ ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్య లు ఎమ్మెల్యేతో నేరుగా విన్నవించుకునే అవకాశం లభించడం అలాగే ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయి అని ప్రజ ల్లో విశ్వాసం పెరగడం ద్వారా, ఈ ప్రజా దర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ వినూతులను తీసుకువచ్చి ఎమ్మెల్యేకి నేరుగావిన్నవించు కుంటు న్నారు. ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా సమస్యల తీవ్రతను బట్టి వెనువెంటనే వాటిపైన చర్యలు తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరి స్తున్నట్టు ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలియ పరిచారు.



ప్రజాభూమి

సత్యసాయి, అనంతపురం

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి, లేపాక్షి:



మండల కేంద్రానికి సమీపంలోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, ఐదుకల్లు సదాశివనగర్లలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో 100వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు కాలనీల లోను సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ, సిపిఐ ఆవిర్భవించిన 100 సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది పేద ప్రజలకు ఉద్యమాల ద్వారా పలు సమస్యలను పరిష్కరించడం జరిగిం దన్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి సమీపంలో సిపిఐ ఆధ్వర్యంలో రెండు కాలనీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కాలనీలలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించుకొనే అవ కాశం సిపిఐ పార్టీ కల్పించిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో కూడా సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులతోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, మారయ్య, సిపిఐ నాయకులతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ

ప్రజాభూమి, లేపాక్షి




మండల పరిధిలోని పులమతి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్లు ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల గుండా నిర్వహించిన ర్యాలీలో ప్లాస్టిక్ వినియోగం పట్ల కలిగే అనర్థాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ వీధుల్లో ప్రజలు వేసి ఉన్న ప్లాస్టిక్ పేపర్లను ,కవర్లను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ, క్యాడెట్లు తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్ల కొద్దీ టన్నుల ప్లాస్టిక్ భూమిపై పడి కలుషితం చేస్తుందన్నారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా అరికట్టకపోతే భూమిపై మట్టి కూడా కనిపించిన రోజులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నశింప చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి రామాంజనేయులు తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ శతజయంతి వేడుకలు

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలోఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు**

ప్రజాభూమి, పుట్లూరు



భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ డిసెంబర్ 26 న 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను దేశవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య పేర్కొన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ నెల 26 న కాన్పుర్ ఆవిర్భవించి దేశ స్వతంత్ర పోరాటం లో అనేక త్యాగాలు చేసింది స్వతంత్రం అనంతరం సంపూర్ణ స్వాతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసింది కష్ట జీవుల హక్కుల కోసం దేశానికీ అన్నం పెట్టె రైతన్న కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం బ్యాంకుల జాతీయ కరణ కోసం మహిళా చట్టాల కోసం అవినీతి అంతం కోసం అలాగే భూస్వాముల భూములు అక్రమంగా. ఆక్రమిచ్చుకొన్న భూములను ఎన్నో పోరాటాలు చేసి బడుగుబలహీనులకు భూములు పంచిన ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది.భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు పుట్లూరు మండలంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంల ఓబుళపతి, పెద్దన్న, బలరాముడు, బాలు,వెంకటశివ, దవీద్, దేవరాజు, సురేంద్ర, రామంజి,బాల కొండయ్య, నారాయణ,సత్య, సూరి, బాలరంగప్ప, పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరించుకోండి -తహసిల్దార్ విజయకుమారి

ప్రజాభూమి, రాప్తాడు :



రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను రైతులు, ప్రజలు పరిష్కరించు కోవా లని తాసిల్దార్ విజయ కుమారి రైతు లకు, ప్రజలకు సూచించా రు. గురువారం మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముందుగా భూ సమస్యలపై ప్రజల వద్ద నుండి వినతులను తీసుకున్నారు. అనంతరం తాసిల్దార్ విజయకుమారి మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలకు ఇంటి స్థలాలకి, సర్వే కొలతలకు గ్రామంలో అర్జీలు వచ్చాయని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్ , తెదేపా నాయకులు బాబయ్య , సర్పంచ్ లక్ష్మి దేవి , వీఆర్వో , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని కలిసిన అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురం



హైదరాబాద్ లో గురువారం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కలసి కంపెనీ సిఎస్ఆర్ నిధుల నుండి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి జూనియర్ డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించుటకు మొబైల్ హెల్త్ వాహనం ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాలోని గుంతకల్, అనంతపురం, గుత్తి, తాడిపత్రి రైల్వే స్టేషన్ లలో వృద్ధులు, దివ్యాంగులు సౌకర్యార్థం బ్యాటరీ వాహనాలు (బగ్గి) ఏర్పాటు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కోరారు.

# కూటమి పార్టీల పంతం - అభివృద్ధి అవుతుంది అంతం

**నాయకుల్లో ఐక్యత లేని కారణంగా భర్తీ చేయని ఫీల్డ్ అసిస్టెంట్ ,రేషన్ డీలర్ పోస్టులు**

**ఎన్ఆర్ఈజీఎస్ లో జరగని ఉపాధి పనులు**

**అధికమవుతున్న వలసలు**

**నిర్మాణానికి నోచుకోని గోకులం షెడ్లు**

**కూటమి పార్టీల ఆధిపత్యం పోరు నడుమ నలుగుతున్న ప్రజలు**

ప్రజాభూమి, ముదిగుబ్బ







సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించి దాదాపు 6 నెలలు కావస్తున్నప్పటికీ ముదిగుబ్బ మండలంలో మాత్రం కొత్త ప్రభుత్వం ఏర్పడిన సంతోషం అటు నాయకుల్లో ఇటు ప్రజల్లోను కూడా కనబడడం లేదు. ఎన్నికల సమయంలో సీట్ల పంపిణీలో భాగంగా ధర్మవరం అసెంబ్లీ సీటు బిజెపికి కేటాయించడం జరిగింది . అప్పటివరకు ఎమ్మెల్యే టికెట్ పరిటాల శ్రీరామ్ కే అని భావించిన టిడిపి కార్యకర్తలు ఈ విషయాన్ని జీర్ణించుకోలేకపోయారు. అయినప్పటికీ పొత్తు ధర్మంలో భాగంగా ఏపార్టీకి సీటు వచ్చినా అన్నిపార్టీలు కలిసికట్టుగా అసెంబ్లీ స్థానాన్ని గెలిపించుకోవాలని ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు విజయమే లక్ష్యంగా కష్టపడి పనిచేశారు. చివరికి అందరి కృషి ఫలితంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన భాజపాకు చెందిన సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా విజయం సాధించడం తోపాటు, రాష్ట్ర మంత్రివర్గంలో కూడా స్థానం సంపాదించు కున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సాక్షాత్తు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఉండడంతో ఇక నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి దూసుకెళ్తుందని నాయకులు ప్రజలు భావించారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఆప్రభావం ఎంతమాత్రం కనిపించలేదు.

**ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు రేషన్ డీలర్ల పోస్టులు ఇప్పటికీ ఖాళీనే :** 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వారంలోపే ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్లు, ఆనిమేటర్లుగా అప్పటివరకు విధులు నిర్వహిస్తున్న వారిని తొలగించి తన పార్టీ కార్యకర్తలతో భర్తీ చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు, మూడు వారాల్లోపే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, రేషన్ దుకాణాలడీలర్ పోస్టులు అధికార కూటమి పార్టీల మద్దతుదారులతో భర్తీ చేశారు. అయితే ధర్మవరం నియోజకవర్గంలో మాత్రం ఆరునెలలు కావస్తున్నా ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు తమపార్టీకి ఎక్కువ పోస్టులు ఇవ్వాలంటే తమపార్టీకి ఎక్కువ ఇవ్వాలంటూ పరస్పరం పోటీలు పడ్డాయి. ఒకరికి ఇస్తే మరొకరితో ఇబ్బంది అవుతుందే మోనని ఇప్పటివరకు ఎటు తేల్చలేక పోతున్నారు. మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మంత్రి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్ ల దృష్టికి ఎన్నోసార్లు తీసుకుపోయినప్పటికీ ఈవ్యవహారం తలనొప్పిగా మారడంతో వారుకూడా ఈవిషయంలో జోక్యం చేసుకోవడం లేదు. బియ్యం పంపిణీ అయితే రెవెన్యూ అధికారుల సమక్షంలో జరుగుతుండడంతో ఆ ప్రక్రియ తటస్థంగా కొనసాగుతోంది, అయితే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించక పోవడంతో ఉపాధిహామీ పనులు మాత్రం నిలిచిపోయి గ్రామీణ ప్రాంత కూలీలు ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో 14535 జాబ్ కార్డ్స్ ఉండగా మొత్తం కూలీలు 26293 మంది ఉన్నారు. 2024 ఏప్రిల్ 1 నుండి నేటి వరకు 2,72,486 పనిదినాలు పనులు కల్పించారు. ఏప్రిల్, మే, జూన్ మాసాలలో అంటే కూటమి ప్రభుత్వం ఏర్పడక మునుపే 2.5 లక్షల పనిదినాల వరకు జరిగినట్లు తెలుస్తోంది.ఉపాధి పనులు దొరకకపోవడంతో చాలామంది గ్రామీణప్రాంత ప్రజలు బెంగళూరు, తిరుపతి, హైదరాబాద్ లాంటి నగరాలకు పనులకోసం వలసబాట పట్టారు.

**గొడవలకు దారి తీస్తున్న రేషన్ డీలర్ల నియామకం :** ప్రజలకు నిత్యవసరాలు సరఫరా చేయడానికి రేషన్ డీలర్లను ఏర్పాటు చేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. కూటమిలోని కొన్నిపార్టీల కార్యకర్తలు బియ్యం పంపిణీ చేయడానికి ముందుకు వస్తున్నా ఇతరపార్టీల వాళ్లు(కూటమిపార్టీల కండువాలు వేసుకొని వచ్చి) వారితో గొడవ పెట్టుకుంటుండడంతో పంపిణీకూడా సక్రమంగా జరగడంలేదు. ఫలితంగా ప్రతినెల రెవెన్యూ అధికారులే దగ్గరుండి ప్రజలకు నిత్యవసరాలు పంపిణీ చేయిస్తున్నారు . పల్లె పండుగల పేరుతో మండలానికి రూ.3కోట్లు మంజూరుచేసి అందుకు సంబంధించి మంత్రి ముదిగుబ్బలో పనులకు శ్రీకారం చుట్టారు. అయితే నేటికీ ఎక్కడా ఆపనులు జరగడంలేదు.

**భవిష్యత్తులో**

ఏం జరుగుతుందో... ప్రభుత్వం ఏర్పడిన ఆరునెలలకే నాయకుల్లో ఐక్యత కనుమరుగయి పెత్తనం కోసం పరితపిస్తుండడం చూస్తుంటే రాబోవు కాలంలో వీరు కలసి ఎలా పనిచేస్తారో అన్న అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నాయకుల ఆధిపత్యపోరు నడుమ ధర్మవరం నియోజకవర్గం కుంటు పడడంతోపాటు ప్రజలు కూడా కష్టాలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రైతులకు, గొర్రెల కాపరులకు, కోళ్ళ పెంపకం దారులకు గోకులం షెడ్ల మంజూరు చేయగా అందుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ ధర్మవరం నియోజకవర్గంలో ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లో మాత్రం అందుకు విరుద్ధంగా నేటికీ ఎక్కడ ఒక్క గోకులంషెడ్డు నిర్మాణానికి పునాది పడలేదు. ఈపథకంలో భాగంగా ముదిగుబ్బ మండలానికి 45 గోకులం షెడ్లు మంజూరు కాగా 98 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అధికారులు ఎస్సీ, ఎస్టీలకు 23 కేటాయించగా 25 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. అయినా ఏ ఒక్క లబ్ధిదారునికి అనుమతులు రాలేదు, నిర్మాణాలు మొదలు కాలేదు. ఇప్పటికైనా మూడు పార్టీల నాయకులు ఐక్యతతో కలిసి పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్, రేషన్ డీలర్ల పోస్టులను భర్తీచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

# జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్టీయల్ సెంట్రల్ టీం పర్యటన

**ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలి అన్ని విధాల సన్నద్ధం కావాలి**

**శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం





ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రకటించిన కరువు మండలాలలో పర్యటించేందుకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేయడానికి జనవరి 2, 3వ తేదీలలో జిల్లాలో ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీం పర్యటన చేయనుందని శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్-2024లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 7 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలోని అనంతపురం, నార్పల, బుక్కరాయసముద్రం, రాప్తాడు, గార్లదిన్నె, యాడికి, విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా, కరువు సమయంలో పరిస్థితిని అంచనా వేయడానికి ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించనుందని తెలిపారు. ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం పర్యటన నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో వసతి, వాహనాలు ఏర్పాటు, నోట్స్ సిద్ధం చేయడం చేయాలని, ఫొటోస్ ద్వారా కరువు పరిస్థితిని చూపించడం, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం, వర్షపాతం, తదితర అన్ని రకాల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కేంద్ర బృందం క్షేత్రస్థాయి పర్యటన నేపథ్యంలో పోలీస్ సెక్యూరిటీ ఏర్పాట్లు, రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. కరువు మండలాల్లో తాగునీటి సమస్యలు ఉంటే వారికి చూపించాలని, జల్ జీవన్ మిషన్ పనులు, ఉపాధి హామీ కింద లేబర్ బడ్జెట్ తయారీ, పనుల కల్పన, భూగర్భ జలాల పరిస్థితి తదితర వివరాలు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, రెండు రోజుల్లోగా ఇందుకు సంబంధించిన పిపిటి తయారు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర బృందం పర్యటనను విజయవంతం చేయాల న్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, డ్వామా పిడి సలీం భాష, ఏపీఎంఐపి పీడీ రఘు నాథరెడ్డి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, డిపిఎం ఆనంద్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ ఎడి జయరామిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, రాప్తాడు :



మండల పరిధిలోని ఫంగల్ రోడ్డు లో ఉన్న స్థానిక సిపిఐ కాలనీలో నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున హాజర య్యారు . ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించే కార్య క్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతం త్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ. భూ పోరాటముద్వార పేదలకు భూ పంపిణి చేపట్ట డం జరిగిందన్నారు.జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వలేక పోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొ నడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోంద న్నారు. కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపార స్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల కార్యదర్శి చలపతి సిపిఐ నాయకులు రాము మల్లప్ప రామాంజనేయులు పాల్గొన్నారు

## వైభవంగా అయ్యప్ప మండల పూజ

**-డీఎస్పీ కేవీ మహేష్ ప్రత్యేక పూజలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మండల పూజ మహోత్సవం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుండి దేవాలయంలో సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దేవాలయంలోని మూలవిరాట్ ను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దేవాలయ ఆవరణలో ప్రత్యేక పడి ఏర్పాటుచేసి దానిపై అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలని కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు ప్రత్యేక భజనలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం చేశారు. హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ మండల పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, ఆలయ కమిటీ ప్రతినిధులు, మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677